తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : దర్శం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

2 మార్చి ,2025

సంపుటి : 247

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## అజేయ శక్తిగా ఎదుగుతున్న భారత్

- కుంభమేళాతో నైపుణ్యాన్ని చాటాం
- ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మోడీ

న్యూఢిల్లీ,తరంగాలు

ఇన్నేళ్లు శ్రామిక శక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచ శక్తిగా రూపొందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల పెద్దఎత్తున మహాకుంభమేళా నిర్వహించి నిర్వహణా -మిగతా 2 లో



## మల్టీప్లెక్స్‌లకు ఊరట

- 16ఏళ్లలోపు పిల్లలకు అనుమతి..
- తదుపరి విచారణ 17కు విచారణ

హైదరాబాద్,తరంగాలు

మల్టీప్లెక్స్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 సంవత్సరాలలోపు చిన్నారులను అన్ని షోలకు అనుమతించాలని ఆదేశించింది. జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం సవరించింది. అయితే ప్రీమియర్, బెనిఫిట్ స్పెషల్ షోలకు మాత్రం పిల్లల అనుమతికి హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఈ నెల17కు హైకోర్టు ధర్మాసనం -మిగతా 2 లో



## బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

- మామునూర్ ఎయిర్‌పోర్ట్ ఘనత మాదే
- కాంగ్రెస్, బీజేపీల పరస్పర ఘర్షణ

వరంగల్,తరంగాలు

మామునూర్ ఎయిర్‌పోర్టు ప్రాంగణం దగ్గర తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. మామునూరు ఎయిర్ పోర్ట్‌కు ఆమోదం రావడంతో కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో వేరువేరుగా సంబరాలు చేసుకుంటున్నారు. ఒకే సమయంలో ఎయిర్ పోర్ట్ ప్రధాన గేటు వద్దకు కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కార్యకర్తలు చేరుకున్నారు. -మిగతా 2 లో



ఇసుక అక్రమ రవాణాపై

# ఉక్కుపాదం



- ప్రభుత్వం చేపట్టే పనులకు అందుబాటులో ఇసుక
- మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లును పిలవాలి'
- ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలి
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్

హైదరాబాద్,తరంగాలు

ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. 'నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వమే -మిగతా 2 లో





## త్వరలో ఉప ఎన్నికలు తప్పవు

- మంచి చెప్పడానికి రేవంత్ చేసిందేమీ లేదు
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ వ్యాఖ్యలు

హైదరాబాద్,తరంగాలు

త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోమారు అన్నారు.కాంగ్రెస్ మీటింగ్ లో మూడు ఆణిముత్యాల మాటలు చెప్పారు.. మంచి మైక్‌లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలి అన్నారు.. మంచి చెప్పడానికి నువ్వు చేసిన ఒక్క మంచి పని లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు -మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెండ్

- ఆదేశాలు జారీ చేసిన కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి

హైదరాబాద్,తరంగాలు

కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. ఈమేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కులగణన ప్రతులు చించడంపై ఆ పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ -మిగతా 2 లో





## టన్నెల్ దగ్గర కొనసాగుతున్న సహాయక చర్యలు

- ఘటనాస్థలికి చేరుకున్న ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు
- ఇదిలా ఉంటే టెన్నల్ దగ్గర ఇప్పటికే మృతుల బంధువులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు

మహబూబ్‌నగర్,తరంగాలు

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గరకు ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు చేరుకున్నారు. ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ శ్రీధర్ చారితో పాటు ఇద్దరు ఫ్యాకల్టీ, ఇద్దరు పీజీ వైద్యులు -మిగతా 2 లో



## మణిపూర్‌లో దారికొస్తున్న పరిస్థితులు

- 8 నుంచి రవాణాకు అనుమతులు
- ఉన్నతస్థాయిలో సమీక్షించిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,తరంగాలు

గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపుర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్రం కృషి చేస్తోంది. ఇప్పుడు అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై -మిగతా 2 లో

రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్

# రాజకీయాలు



- హామీలు అమలు చేయలేక తనపై విమర్శలు
- అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మరు
- సీఎం రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు

హైదరాబాద్,తరంగాలు

ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, అబద్ధాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి -మిగతా 2 లో

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

(మొదటి తరువాయి)

సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి‘ అని సీఎం ఆదేశించారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో ఇరు వర్గాలు భారీగా వచ్చారు. దీంతో.. ఇరు పార్టీల నేతలు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. కాగా.. కార్యకర్తలు, నాయకుల మధ్య తోపులాట, ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పోలీసులు.. అక్కడికి చేరుకుని శాంతింప చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు.. బీజేపీ నేతలు ప్రధాని మోడీకి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అటు.. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి అదే చోట పాలాభిషేకం చేసేందుకు కాంగ్రెస్ నేతలు యత్నించారు. దీంతో.. రెండు వర్గాల మధ్య వాగ్వాదం తోపులాట జరిగింది. కాగా.. మామునూరులో కొత్త విమానాశ్రయం నిర్మాణానికి కీలక ముందడుగు పడిన సంగతి తెలిసిందే.. ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిపై గత కొంతకాలంగా కొనసాగుతున్న కసరత్తులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మామునూరును విమానాశ్రయంగా అభివృద్ధి చేయాలని గతంలోనే ప్రతిపాదనలు పంపగా, తాజాగా కేంద్రం దీనికి అంగీకారం తెలిపింది. ఈ నిర్ణయంతో వరంగల్ ప్రాంతానికి ప్రయాణ సౌకర్యాలు మరింత పెరగనున్నాయి. విమాన ప్రయాణాల విస్తరణ, వ్యాపారం, పర్యాటకం అభివృద్ధికి మామునూరు ఎయిర్‌పోర్ట్ కీలకంగా మారనుంది. కేంద్రం అనుమతినిచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని పనులను వేగంగా ప్రారంభించనున్నట్లు సమాచారం.

# కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెండ్

(మొదటి తరువాయి)

మల్లన్నకు ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరినా.. మల్లన్న నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిచినందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదన్నారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు. బీసీ కులగణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయిందన్నారు. మల్లన్న చేసిన వాఖ్యలు చాల తప్పు అని ఆయన పేర్కొన్నారు.

**ఏఐసీసీ నిర్ణయం మేరకే తీన్మార్ మల్లన్న సస్పెండ్ :** టీ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఆ పార్టీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలపై మల్లన్నను కమిటీ వివరణ కోరింది. ఫిబ్రవరి 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని మల్లన్నకు కమిటీ గడువు ఇచ్చింది. వివరణ ఇవ్వకపోవడంతో తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది.

# టన్నెల్ దగ్గర కొనసాగుతున్న సహాయక చర్యలు

(మొదటి తరువాయి)

సంఘటనాస్థలికి చేరుకున్నారు. ఇదిలా ఉంటే టెన్నల్ దగ్గర ఇప్పటికే మృతుల బంధువులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు. మృతదేహాలను గుర్తించి అధికారులు బంధువులకు అప్పగించనున్నారు. మరోవైపు ప్రమాద స్థలం వరకు లోకో ట్రాక్‌ను జైపీ కంపెనీ సిద్ధం చేస్తోంది. ప్రమాదం జరిగిన స్థలంలో 200 మీటర్ల పొడవు, 9.2 మీటర్ల ఎత్తులో బురద, మట్టి, రాళ్లు ఉన్నాయి. ఇక్కడే టీబీఎం సగ భాగం కూరుకుపోయింది. మట్టిని బయటకు తరలించేందుకు మ్యానువల్‌గా సాధ్యం కాకపోవడంతో లోకోను అక్కడి వరకు తెచ్చే ప్రయత్నం చేస్తు?న్నారు. కన్వేయర్ బెల్టు కూడా అందుబాటులోకి వచ్చింది. 12వ కిలోమీటర్ నుంచి 13.5 కిలోమీటర్ల వరకు పేరుకుపోయిన మీటరున్నర మట్టిని రెస్క్యూ టీమ్స్ ఎత్తి పోస్తున్నాయి. లోకోను 13.5 కిలోమీటరు వరకు తీసుకొచ్చి మట్టిని బయటకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. కొన్నిరోజుల క్రితం ఈ టన్నెల్లో నిర్మాణ పనులు జరుగుతుండగా అనుకోని ప్రమాదం చోటుచేసుకుంది. 8 మంది లోపల చిక్కుకుపోయారు. ఈ సంఘటన ఎనిమిదో రోజుకు చేరుకుంది. కానీ ఇంకా పూర్తి స్థాయిలో రెస్క్యూ పూర్తవ్వలేదు. పనులు పూర్తి చేసేందుకు రెస్క్యూ బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయి. ప్రస్తుతం మట్టి తొలగింపు పక్రియ తుదిదశకు చేరుకుంది.


# మణిపూర్‌లో దారికొస్తున్న పరిస్థితులు

(మొదటి తరువాయి)

సమీక్ష నిర్వహించి..కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. దిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

# రేంవత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

(మొదటి తరువాయి)



కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాట తెలంగాణ ప్రజకు నమ్మే పరిస్థితి లేదు.. తాను అంకిత భావంతో పని చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కోసం కేసీఆర్‌కు 40 ఉత్తరాలు రాశానని.. రేవంత్ రెడ్డికి కూడా ఉత్తరాలు రాశానని అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి సొంత జాగీరా.. రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటామా.. అని అన్నారు. విలువలకు కట్టుబడి పని చేస్తానని.. చిన్నప్పటి నుండి సిద్దాంతం కోసం పని చేశా.. నీ తాటాకు చప్పుళ్ళకు భయపడనని రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక తమ మీద దాడి చేస్తున్నారని మండిపడ్డారు.

# అజేయ శక్తిగా ఎదుగుతున్న భారత్

(మొదటి తరువాయి)

నైపుణ్యాన్ని చాటుకుందని, రోజుకో రికార్డును భారతదేశం సృష్టిస్తోందని చెప్పారు. భారతదేశ నిర్వహణా నైపుణ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని అన్నారు. దేశ రాజధానిలో శనివారంనాడు నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారత్ గురించి ప్రతిరోజూ సానుకూల సమాచారం వస్తుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తూ, భారత్‌కు రావాలని తహతహలాడుతున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 26వ తేదీతో ప్రయాగ్‌రాజ్‌లో ముగిసిన మహాకుంభ్-2025 గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఒక టెంపరరీ సిటీలో నదీతీరాల వెంబడి కోట్లాది మంది ప్రజలు పవిత్రస్నానాలు చేయడంపై యావత్ ప్రపంచం ఆశ్చర్యంతో చూసిందని,మహాకుంభ మేళా నిర్వహణ భారతదేశం పాటించే నిర్వహణా నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతున్న వైనాన్ని మోదీ వివరిస్తూ, ఏఐ సదస్సులో భారతదేశం కో-హోస్ట్‌గా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారత్ కీలక భూమిక పోషించనుందని చెప్పారు. తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని చెప్పారు. ఏఐ, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్ల ద్వారా టెక్నాలజీ, ఇన్నొవేషన్, గ్లోబల్ డిఎ÷-లొమసీలో ఎదుగుతున్న శక్తిగా భారత్ కీలక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు. ÷ారతదేశం సెమికండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటితో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా కూడా మరిందని వివరించారు. భారత దేశం పాటించే యోగా, ధ్యానం వంటివి విదేశీయులు ఆచరిస్తున్నారని, మన సూపర్‌ఫుడ్ మఖానా, మి÷-లలెట్, ఆయుష్ ఉత్పత్తులు విరివిగా వాడుతున్నారని మోదీ చెప్పారు.

# మల్టీప్లెక్స్‌లకు ఊరట

(మొదటి తరువాయి)

వాయిదా వేసింది. కాగా.. జనవరి 21న 16 ఏళ్ల లోపు పిల్లలు మల్టీప్లెక్స్ థియేటర్‌కు వెళ్లే విషయంపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమయాబావం లేకపోవడంతో పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన హైకోర్టు పలు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 సంవత్సరాల లోపు చిన్నారులు వెళ్లకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించాలని హైకోర్టు ధర్మాసనం కోరింది. అయితే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ యాజమాన్యం పోరాడుతోంది. బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ తాజాగా 16 ఏళ్లలోపు చిన్నారులను అనుమతించే విషయంలో ఉత్తర్వులను హైకోర్టు సవరణ చేసింది. 16 ఏళ్ల చిన్నారులు థియేటర్‌లోకి వెళ్లే విషయంలో నిబంధనలు విధిస్తే.. సినిమా వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఫ్యామిలీ ఆడియన్స్ సినిమాకు వెళ్లే సమయంలో కుటుంబం మొత్తం వెళ్తుంటారు. ఈ క్రమంలో నిబంధనలు ఉంటే ఫ్యామిలీ వెళ్లే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఇతర వర్గాల అభిప్రాయాల సే కరించి కోర్టుకు సమర్పించడంతో న్యాయస్థానం జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. అలాగే స్పెషల్ షోలు, బెనిఫిట్ షోలకు ఎట్టిపరిస్థితిల్లో పర్మిషన్ ఇవ్వబోమని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఇదే అంశాన్ని కూడా హైకోర్టు ప్రస్తావిస్తూ తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది.

# త్వరలో ఉపఎన్నికలు తప్పవు



(మొదటి తరువాయి)

కారుతాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్తీక్ రెడ్డి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా వస్తారని తెలిపారు. కేసీఆర్ దళం గులాబీ వనంలోకి వస్తున్న అందరికీ స్వాగతం అని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఇంచార్జి మీనాక్షి తన బ్యాగ్ మోయొద్దు అని చెప్పింది.. నీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డినే బ్యాగ్‌లు మోసి పైకి వచ్చాడని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు.. రైతు బంధు ఎవరికీ పడడం లేదు అని తిడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ మని పడేవి అని చెబుతున్నారు.. అందుకే రేవంత్ రెడ్డికి టింగ్ టింగ్ అనే పదం పడదని విమర్శించారు. అందుకే టకీ టకీ మని రైతు భరోసా పడుతుంది అంటున్నాడు.. ఎక్కడ చూసినా రైతు భరోసా పడట్లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఫాం హౌస్‌లు ఎవరికీ లేవు లోకం మీద.. నాకు ఒక్కడికే ఉన్నట్లు చెబుతున్నారు.. జెన్వాడలో ఉన్న తన కోసమే హైడ్రా ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు. మరోవైపు.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ మండిపడ్డారు. వేగంగా కమీషన్ల కోసం పనులు స్టార్ట్ చేశారు.. ఎస్ఎల్‌బీసీ వద్ద ఒక మంత్రి చేపలు తిందాం అంటాడు.. ఇంకో మంత్రి నీళ్లు వాటర్ కలవడం వల్ల జరిగింది అంటున్నాడు.. ఇలాంటి మంత్రులు ఉన్నారని దుయ్యబట్టారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కేసీఆర్ అని అంటున్నారు.. అధికారం కోల్పోయి ఇన్ని నెలలు అయినా కేసీఆర్ అనే అంటున్నారని పేర్కొన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు అయినా.. పార్లమెంట్ ఎన్నికలు అయినా గులాబీ జెండానే ఎగురుతుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ వాళ్లు వచ్చి మాయమాటలు చెబుతారు.. ఇంకోసారి అసలు మోసపోవద్దని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఇప్పటివరకు జరిగిన ఉద్యమాలు అగ్రకులాల ప్రయోజనాల కొరకు జరిగినవే

**-బిసి ఇంటలెక్చువల్ ఫోరం భూపాల్ పల్లి జిల్లా కోఆర్డినేటర్ పెండ్యాల సంపత్**



**గణపురం , మార్చి 01 తరంగాలు:** గణపురం మండలం కేంద్రం లో పెండ్యాల సంపత్ మాట్లాడుతూ ఇప్పటివరకు కుల వ్యవస్థలో వివిధ కులాల మధ్య జరిగిన పోరాటాలు ఘర్షణలు, అగ్రకుల పార్టీలైన కాంగ్రెస్ బిజెపి కమ్యూనిస్టు పార్టీలు జరిపిన ఉద్యమాలు నిర్వహించిన పోరాటాలు భూస్వామ్య పెట్టుబడిదారుల ప్రయోజనాల రక్షణ కొరకే జరిగాయి. అగ్రకులాల మధ్య సంపద పంపిణీ కొరకు, భూముల పంపిణీ కొరకు, వారికున్న పదవుల రక్షణ కొరకు, రాజకీయ ఆధిపత్యం కొరకు, అగ్రకులాల రాజకీయ దళారుల బ్రోకర్ల మధ్యన జరిగిన ఉద్యమాలు ఘర్షణలే తప్ప, ఎస్సీ ఎస్టీ బీసీ ప్రయోజనాల కొరకు జరిగినవి కావు. అలాగే ఇప్పటివరకు జరిగిన ఉద్యమాలకు పోరాటాలకు నాయకత్వం వహించింది అగ్రకులాల వాళ్లే. అందుకే బీసీల త్యాగాలు, అగ్రకులాల భోగాలుగా మారాయి. ఉదాహరణకు కేసీఆర్ ఉద్యమాన్ని చూస్తూనే తెలుస్తుంది. బీసీ ఎస్సీ ఎస్టీ కులాలు తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఘర్షణలో పాల్గొని ఎన్నో త్యాగాలు చేశారు. ఆంధ్ర వాళ్ళతో యుద్ధాలు చేశారు. కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ప్రతిసారి అగ్రకులాలకు ఓట్లు వేశారు. ఈ త్యాగాలు ఉద్యమాలు బీసీల మౌలిక సమస్యల పరిష్కారానికి జరుపడ్డవి కావు. నిజానికి కులాధిపత్యాలను కలిగి ఉండటానికి జరుపబడ్డ పోరాటాలే. ఇప్పటివరకు జరిగిన బిసి పోరాటాలన్నీ ఆధిపత్య కులాలను అధికారంలోకి తీసుకురావడానికి మాత్రమే ఉపయోగపడ్డాయి. చివరికి బీసీలను అగ్రకుల పార్టీలకు బానిసలుగా ఆధారపడేటట్లు దిగజార్చారు. వాళ్ళు ఇచ్చే తాయిలాలకు ఆశపడి ఎదురుచూచేటట్లు దిగజార్చారు. ప్రతి సాంఘిక ఆర్థిక రాజకీయ విషయాలకు సంబంధించి బ్రతిమిలాడించుకున్నారు. కాళ్ళు మొక్కించుకున్నారు. ఈసడించుకున్నారు. ఇష్టం వచ్చినట్టు తిట్టారు కొట్టారు చంపారు. వాళ్ళిచ్చే కూలినే తీసుకోవాలి. వాళ్ళు ఎన్ని గంటలు పని చేయమంటే అన్ని గంటలు పని చేయాలి. వాళ్ళు ఎవరికి ఓటు వేయమంటే వారికి వేయాలి. ఈ విధంగా అగ్రకుల రాజకీయ పార్టీ విధానంలో పెత్తందారి విధానమే కొనసాగింది. వాళ్ల దయతో ఒకటో రెండో ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే పోటీ చేశారు. లేకపోతే ఎదురుచూస్తూ కూర్చున్నారు. దయతలిచ్చి మంత్రి పదవి ఇస్తే ఎంతో సంతోషంతో తీసుకున్నారు. ఇవ్వకపోతే ఎదురుచూస్తూ కూర్చున్నారు. ఈ విధంగా బానిసలైన ఎమ్మెల్యేలు అగ్రకులాల దగ్గర నిరీక్షణ చేశారు. లేదా అడుక్కున్నారు. ఇప్పటివరకు బీసీలు తమకు కచ్చితంగా రావలసిన వాటాను ఎప్పుడూ అడగలేదు. ఇప్పటివరకు బీసీలు అగ్రకుల పార్టీలైన టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీలపై ఆధారపడేటట్లుగానే దిగజార్చబడ్డారు. స్వతంత్రంగా తమ సమస్యలపై ఉద్యమాలను నిర్మించుకొని రాజ్యాధికారం కోసం పోరాటం చేసింది లేదు. ఇప్పటివరకు జరిగిన రాజకీయాలు పెట్టుబడిదారుల చుట్టూ, గుడిల చుట్టూ మాత్రమే భూ భ్రమణం లాగా తిరుగుతున్నాయి. అంతేగాని బీసీలకు పట్టు దొరకడం లేదు. ఇప్పటివరకు అగ్రకులాలు చేసిన ఉద్యమాల్లో బీసీలు పాల్గొనకపోతే ఆ ఉద్యమాల్లో వారు విజయం సాధించలేకపోయారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అగ్రకులాలు పోరాటం చేసే వాళ్ళు కాదు. అయితే స్వాతంత్రం సిద్ధించిన తర్వాత భూమి పరిశ్రమలు వాళ్ల చేతిలోకి వెళ్లిపోయాయి. ముఖ్యమంత్రి ప్రధానమంత్రి లాంటి పదవులన్ని వాళ్లకె లభించాయి. ఎస్సీలు బీసీలు మునుపటి లాగే ఆర్థిక రాజకీయ స్వాతంత్రం లేకుండా ఉన్నారు. సంవత్సరాల తరబడి ఈ బ్రాహ్మనిస్ట్ పార్టీలు బీసీలకు రాజకీయం అంటే ఏమిటో తెలియకుండా రాజకీయ అనాధలుగా, రాజకీయ యాచకులుగా దిగజార్చారు. అగ్రకులాల దృష్టిలో రాజకీయం అంటే వారి కుటుంబాల వ్యక్తులకు కొన్ని ప్రత్యేక ఆధిపత్యాలను అధికారాలను ప్రయోజనాలను కలుగజేసుకోవటం. బీసీల సమస్యలు వచ్చేవరకు బ్రాహ్మణిస్ట్ పార్టీలు మందిరం సమస్యను దేవుని సమస్యను ముందుకు పెట్టి ఉద్యమాలు చేస్తారు. బీసీల సమస్యలను తెరమరుగు పట్టిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ కుల వ్యవస్థలో ఏ మార్పు జరగాలన్న, ఎటువంటి రాజకీయ సంస్థలు జరగాలన్న అగ్రకులాల నాయకత్వంలోనే జరగాలని కోరుకుంటారు. ఏ చట్టం తెచ్చిన ఏ శాసనం తెచ్చిన తామే తేవాలనుకుంటారు. తమ ఆజ్ఞల మేరకు,తమ పరిధిలోబడే ఉండాలనుకుంటారు. అగ్రకులాలు చేసిన ఉద్యమాలు పోరాటాలే న్యాయబద్ధమైనవని నమ్మిస్తారు. ఇకనైనా బీసీలు ఒక తాటి మీదికి వచ్చి మనమెంతో మనకంత వాటా దిశగా కొట్లాడకుంటే బీసీలకు రాజ్యాధికారం సత్య దూరమే అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు జంగిలి శ్రీనివాసరావు జిల్లా నాయకులు గండు రమేష్ తదితరులు పాల్గున్నారు.

# తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ పట్ల హర్షం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజయ్య**

**-బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం..**



**పాలేరు ఆర్సీ 01మార్చి (తరంగాలు).** కూసుమంచి: తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య స్పష్టం చేశారు. నాడు, నేడు బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. భారతదేశ చరిత్రలో బీసీ కుల గణన చేసిన ఘనతా కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. బీసీలకు 42శాతం అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుంటే అలాంటి కాంగ్రెస్ పార్టీ పై తీన్మార్ మల్లన్న అసత్యంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. డిమాండ్ చేయడంలో, పోరాటం చేయడంలో ఒక పద్ధతి ఉంటుందని, ఇష్టానుసారంగా ఇతర కులస్తులపై, మంత్రులపై దురుసు పదజాలంతో మాట్లాడటం సరైంది కాదన్నారు. గాంధేయ పద్ధతిలో 14ఏళ్ళ పాటు పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకున్న చరిత్ర మనకు ఉందని, అదే తరహాలో రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తే బాగుండేదని, కానీ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అయ్యి ఉండి, కాంగ్రెస్ నేతలపై, సీఎం, మంత్రులపై అసత్య పదజాలంతో మాట్లాడటం చాలా తప్పు అని అన్నారు. తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ నోటీసు ఇచ్చి కొంత సమయం ఇచ్చిందని, దానికి సమాధానం చెప్పి ఉంటే బాగుండేదన్నారు. తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,ఆయన సస్పెన్షన్ ను, పార్టీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, గౌరవిస్తున్నమన్నారు. పార్టీ నీ అప్రతిష్టపాలు చేసే వారు ఎంతటి వారినైనా సంహించేది లేదన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న పెద్ది దంపతులు



**నర్సంపేట మార్చి 01 తరంగాలు:** బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ బానాల ఇందిర భర్త బానాల రాంబాబు గుండెపోటుతో మరణించగా రాంబాబు మరణం విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రాంబాబు పార్థివదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాంబాబు మృతి పార్టీకి తీరని లోటు అని పెద్ది అన్నారు. వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండదండగా ఉంటానని భరోసా ఇచ్చారు అనంతరం జరిగిన అంతిమయాత్రలో పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు పాల్గొన్నారు. రాంబాబు అంతిమ యాత్రలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ఉపాధ్యక్షులు, పట్టణ ప్రచార కార్యదర్శి, వార్డు అధ్యక్షులు, పట్టణ ముఖ్య నాయకులతోపాటు వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. నర్సంపేట మండలంలోని ఇటుకాలపెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యుడు సోన బోయిన రణధీర్ కుమార్ వారి నానమ్మ అనారోగ్యంతో మరణించగా లక్ష్మీ మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు, పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ బాధ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఖానాపురం మండలంలో వివిధ కారణాలతో మరణించిన బీ ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఖానాపురం బీ ఆర్ ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కుంచారపు వెంకటరెడ్డి తండ్రి రామ్ నరసింహారెడ్డి మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఖానాపురం గ్రామ పార్టీ నాయకులు వేములపల్లి వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పెద్ది పరామర్శించారు. ఖానాపురం మండల పార్టీ సీనియర్ నాయకులు పులిగిల్ల యాదగిరి నానమ్మ పులిగిల్ల లచ్చమ్మ అనారోగ్యంతో మరణించగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లచ్చమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పై కార్యక్రమాలలో మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మండల పార్టీ భాద్యులు, కో అప్షన్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ నాయకులతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఎన్ఆర్ఐలు.




**గణపురం, మార్చి01(తరంగాలు)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాగణపురం మండలం కర్కపల్లి మాజీ సర్పంచులు పెంచాల సౌమ్య రవీందర్ దంపతుల కుమారుడు చరణ్ రాజ్,కుమార్తె తేజ్ ఎన్నారైలు,సొంత గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురైన డాకూరి కృష్ణారెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలు కాగా వైద్య ఖర్చులకు ఐదు లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపగా ఎన్ఆర్ఐలు వాళ్ళ దాతృత్వాన్ని చాటుకొని నిమిత్తం. రూ50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈఆర్థిక సాయం ఎన్నారైల తల్లిదండ్రులైన పెంచాల రవీందర్ సౌమ్యలు కృష్ణారెడ్డి కుటుంబానికి శుక్రవారం అందించారు.

# నేడు 11కేవీ విద్యుత్ ఫీడర్ లో అంతరాయము

**గణపురం, ఫిబ్రవరి 01(తరంగాలు):** గణపురం మండలం గాంధీనగర్ 11కేవీ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 09:00 గంటల నుండి మధ్యానం 01:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని కోరిన ఏఈ వెంకటరమణ.%రి

# కోటగుళ్ళ లో ముగిసిన శివరాత్రి మహోత్సవాలు

**సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన పరిరక్షణ కమిటీ**





**గణపురం మార్చి 01, తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26న ప్రారంభమైన శివరాత్రి మహోత్సవాలు 28 శుక్రవారంతో ముగిసినట్లు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు. మూడు రోజులపాటు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని శివరాత్రి మహోత్సవాల నిర్వహణకు ఆలయ ధర్మకర్తలు, పోషకులు, నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు, జర్నలిస్టు సోదరులకు, పోలీస్, విద్యుత్, వైద్య శాఖ గణపురం గ్రామపంచాయతీ సిబ్బంది, తదితర అధికారులకు ఆలయానికి తరలివచ్చిన భక్తులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. గత 18 సంవత్సరాలుగా ఆలయ నిర్వహణలో చేదోడు వాదోడుగా ఉంటున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సిఐటియు (సి డబ్ల్యూ ఎఫ్ ఐ) మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోశం నాగార్జున



**పాలేరు ఆర్సీ.01మార్చి (తరంగాలు)** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రం యోగ నంద ఫంక్షన్ హాల్ నందు సీఐ టి యూ ( సి డబ్ల్యూ ఎఫ్ ఐ) మండల మహాసభలు శనివారం నిర్వహించి నూతన కమిటీలు వేయడం జరిగింది.కూసుమంచి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పోశం నాగార్జున వ్యక్తం చేసిన సిఐటియు నాయకులు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ ఎంపికైన విద్యార్థినీలు




**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 1 (తరంగాలు):** మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్,కాలేజ్ కి చెందిన విద్యార్థినిలు హెచ్. హర్షిణి,సీహెచ్.అక్షయ, పి.వర్ష, జి. సాత్విక, సిహెచ్ .భవాని,బి.ఇందు, జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎన్.వరలక్ష్మి వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎన్.అనిత ఒక ప్రకటనలో తెలిపారు ఇటీవల హైదరాబాద్లో జరిగిన రాష్ట్రస్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబరిచిన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ నెల 1 తేదీ నుంచి నల్గొండ జిల్లాలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావాలని కోరారు. కాగా వీరిని ప్రిన్సిపల్ ఎన్. వరలక్ష్మి వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎన్.అనిత ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 1,(తరంగాలు):** మండలంలోని తిమ్మంపేట గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ తిమ్మంపేట పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విధ్యార్థులు ఉపాధ్యాయులుగా బోధన చేసారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శారోన్, మాజీ ప్రధానోపాధ్యాయులు రిటైర్డ్ శ్రీ ఇనుగాల ఇంద్రసేనా రెడ్డి, ఉపాధ్యాయ బృందం,పాల్గొన్నారు

## మహబూబాబాద్ యువజన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ జన్మదిన వేడుకలు .



**కేసముద్రం,మార్చి 01, (తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీలో ని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రియాజ్ ఖాన్, ఆధ్వర్యంలో మహబూబాబాద్ యువజన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, జన్మదిన వేడుకల్లో భాగంగా ఈ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, మార్కెట్ ఏఎంసి డైరెక్టర్ అయుబ్ ఖాన్, మరియు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్ ,విజేందర్ రెడ్డి, చేతుల మీదేగా కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,కొండేటి కళాధర్ జాటోత్ రమేష్, భూక్య దేవేందర్, గౌస్ ,ప్రభు రాణి,ఎస్.కె మదర్, దినేష్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కార్యక్రమం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 01 (తరంగాలు)** హైదరాబాదు హెూటల్ స్వాగత్ గ్రాండ్,రాధికా ఎక్స్ రోడ్ లో జరిగిన, లైన్స్ ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నేరేడుమెట్, లిటిల్ తెరిసా చార్టర్ నైట్ ప్రోగ్రాం జరగగా లయన్ వి కృష్ణ ప్రసాద్ గవర్నర్ లయన్ నేరేడ్ మెట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసిన గ్రేటర్ హైదరాబాద్ కమల నగర్ గ్రేటర్ లయన్ మాజీ అధ్యక్షులు, మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం , లయన్ పెంటయ్య గౌడ్,లయన్ గోపాల్ గౌడ్, లయన్ అంజయ్య, లయన్ సూరప్రకాష్, లయన్ రాంచందర్, లయన్ వి.వి రావు, లయన్ దశరధం,లయన్ ఎంఎన్ చారి తదితరులు.

## అండర్ 17 క్రికెట్ పోస్టర్ ఆవిష్కరించిన

# తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





**-తెలంగాణ గవర్నర్ ని కలిసిన టీటీడీసీఏ-రూరల్ అధ్యక్షులు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి**

**-తెలంగాణ గవర్నర్ ని కలిసిన జిల్లా కన్వీనర్ పాయిరాల శరత్ యాదవ్**

**కేసముద్రం మార్చి 01,( తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మాజీ విజ్జిట్రోఫీ ప్లేయర్ పాయిరాల శరత్ యాదవ్ జిల్లా కన్వీనర్ గా ఉండడం తెలంగాణ గవర్నర్ ని కలవడం ఆనందంగా ఉంది అన్నారు ఈనెల 24 అమెరికా యూత్ క్రికెట్ అకాడమి, ది తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీటీడీసీఏ-రూరల్) క్రికెట్ జట్ల మధ్య మార్చి 24 నుంచి అండర్-17 క్రికెట్ కప్ జరుగనుంది. అమెరికా యూత్ టీమ్తో పాటు తెలంగాణ ఉమ్మడి జిల్లాల నుంచి ఎంపిక చేసిన మూడు జట్లు ఈ టోర్నమెంట్లో పోటీపడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శుక్రవారం సోమాజిగూడలోని రాజ్భవన్లో జరిగిన కార్యక్రమంలో అండర్-17 క్రికెట్ కప్ పోస్టర్ను అధికారికంగా ఆవిష్కరించారు. అమెరికా జట్టుతో క్రికెట్ టోర్నమెంట్తో తెలంగాణ గ్రామీణ క్రికెటర్లకు అంతర్జాతీ స్థాయి పోటీల అనుభవం దక్కనుందని ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీటీడీసీఏ- రూరల్) వ్యవస్థాపక అధ్యక్షులు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి వివరించారు.

నాలుగు జట్లు పోటీపడుతున్న అండర్-17 క్రికెట్ కప్ టోర్నమెంట్ 50 ఓవర్ల ఫార్మాట్ లో నిర్వహిస్తున్నారు. మార్చి 24న ఎల్బీ స్టేడియంలో జరిగే ఆరంభ మ్యాచ్కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. టోర్నమెంట్లో మొత్తం ఏడు మ్యాచులు షెడ్యూల్ చేయగా.. ఇతర మ్యాచులు సహా ఫైనల్కు శంషాబాద్ సమీపంలోని ఎంపీఎస్ క్రికెట్ గ్రౌండ్స్లో నిర్వహించనున్నారు.అండర్-17 క్రికెట్ కప్ పోస్టర్ ఆవిష్కర కార్యక్రమంలోఅమెరికన్ యూత్ క్రికెట్ అకాడమీ ప్రెసిడెంట్ అరుణ్ కొలిపాక, అమెరికా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పి. సత్యనారాయణ్ రెడ్డి సహా తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీటీడీసీఏ-రూరల్) జిల్లాల కన్వీనర్లు పాయిరాల శరత్ యాదవ్,నవాజ్, రాఘవరెడ్డి, షేక్ రహీమ్, సురేశ్, మథీన్, భాగ రెడ్డి, నర్సోత్తమ రెడ్డి, సంతోశ్, జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'పాలేరు'కు మహర్దశ

**- రూ.45.50కోట్ల వ్యయంతో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు**

**- మంత్రి పొంగులేటి చొరవతో జీవో ఆర్ టీ నెం. 68 విడుదల చేసిన ప్రభుత్వం**

**- హర్షం వ్యక్తం చేస్తున్న పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి.**



**పాలేరు ఆర్సీ 01మార్చి (తరంగాలు).** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుంది. ఇప్పటికే ఇంజనీరింగ్ కళాశాలకు నూతన భవనం.. కూసుమంచిలో కొత్త జూనియర్ కళాశాల.... ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలో నర్సింగ్ కళాశాల... పొన్నెకల్ లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల... నియోజకవర్గంలోని ఆయా ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.... ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటు... ఇలా చెప్పుకుంటూ పోతే గడిచిన 15 నెలల కాలంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది. పాలేరు నియోజకవర్గ అభివృద్దే ఏకైక లక్ష్యంగా అడుగులు వేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తాజాగా కూసుమంచి కేంద్రంగా 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు 100పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు మంత్రి పొంగులేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలోనే హామీని నెరవేర్చారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 24వ తేదీన రూ.45.50కోట్ల వ్యయంతో 100పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తూ జీవో ఆర్ టి నెం.68 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో పాలేరు నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. ఆసుపత్రిని మంజూరు చేయించిన మంత్రి పొంగులేటికి పాలేరు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# హైర్ బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి




**-హైర్ బస్సు యూనియన్ గౌరవ అధ్యక్షులు ..కుమ్మరికుంట్ల నాగన్న.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 01 (తరంగాలు)** ఎయిర్బస్ డ్రైవర్లు తమ సమస్యలు పరిష్కరించాలని డిపో ముందు ధర్నా నిర్వహించగా ఈ ధర్నా కార్యక్రమంలో ఎయిర్బస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న హాజరయ్యి మాట్లాడుతూ ఎయిర్ బస్ డ్రైవర్లకు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనమిచ్చి వెట్టి చాకిరి చేయించుకోనీ పీఎఫ్ సౌకర్యం గాని, ఈఎస్ఐ సౌకర్యం గాని, వ్యక్తిగత ఇన్సూరెన్స్ లేకున్నా గాని, పని భద్రత లేకున్నా పది పదిహేను సంవత్సరాల నుండి రేపటికైన బ్రతుకులు మారుతాయి ఏమోనని ప్రభుత్వం మీద నమ్మకం తో పనిచేస్తున్నారు.తక్కువ వేతనంతో పనిచేయడం వల్ల డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.అయిన ఆర్థిక భారాన్ని సైతం లెక్క చెయ్యకుండా ఆర్టీసీ వ్యవస్థను ఎప్పటికప్పుడు ముందుండి నడిపించే విధంగా పనిచేస్తున్న హెయిర్ బస్ డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గౌరవ వేతనం పెంచి పిఎఫ్ సౌకర్యం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.పది పదిహేను సంవత్సరాల నుండి సరియైన సదుపాయాలు లేకున్నా పనిచేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయిమెంట్ ద్వారా డ్రైవర్లను తీసుకుంటామని అన్ని డిపోలలో చెప్పి డ్రైవర్ అన్నల కడుపు కోతకి కారణం అవ్వకుడదని అన్నారు.వారి విధులలో భాగంగా ఎప్పుడు ప్రాణాలతో చెలగాటమాడే కర్తవ్యాలను నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం వీరి పట్ల కర్కషత్వాన్ని ప్రదర్శిస్తూ కనీసం వీరికి ఉద్యోగ భద్రత కానీ ఇన్సూరెన్స్ భద్రత గాని లేకుండా చేయడం రాష్ట్ర ప్రభత్వానికి సిగ్గుచేటని అన్నారు.ఎంప్లాయిమెంట్ ద్వారా డ్రైవర్లను తీసుకుంటామన్న పద్ధతిని రద్దు చేయాలని దీనిని నమ్ముకొనీ ఉన్న వారి సీనియార్టీ ప్రకారం వీరినే వీధులలో తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల రేపు రాబోయే కాలంలో రాష్ట్రంలో ఉన్నటువంటి హెయిర్ బస్ డ్రైవర్లను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.డిపో మేనేజర్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రావణ్, రవీందర్, మహేందర్, వెంకటేష్, కొమురవెల్లి, సతీష్, రాజు, రాకేష్, ఎలందర్, సాగర్,ఎల్లయ్య, లింగన్న, ప్రభాకర్, రమేష్,

తరంగాలు
Tharangalu Daily News Paper

# దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి






**-పంచాయతీరాజ్ కార్యదర్శి.....దివ్య**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 01 (తరంగాలు)**

నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి కార్డు దరఖాస్తు,సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ లు యూ.డి.ఐ.డి జనరేట్ చేయాలి.మార్చి 01 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి, నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల జారీ.యూ.డి.ఐ.డి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడుతాయి.సోలార్ విద్యుత్ ప్లాంట్ల డి.పి.ఆర్. లను తయారు చేయాలి.యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పి.ఆర్.శాఖ కార్యదర్శి.ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు.శనివారం పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని,



దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు.ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. మధుసూదన రాజు, డి.డబ్ల్యూ.ఓ. ధనమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు, ఆర్ఎంఒ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే మా ధ్యేయం







**-లోడి సాంఘిక సేవ స్వచ్ఛంద సంస్థ వరంగల్.**

**-రైతుల సంక్షేమమే మా లోడి సాంఘిక సేవ స్వచ్ఛంద సంస్థ లక్ష్యం అని సంస్థ కోఆర్డినేటర్స్ కిరణ్ రెడ్డి,ఎన్.వీరబాబు అన్నారు.**

**చెన్నారావుపేట మార్చి 1 (తరంగాలు)**

చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో కలామ్స్ ఫౌండేషన్ వారి సూచనల మేరకు లోడి సాంఘిక సేవ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు నల్లకుంట (బతుకమ్మ చెరువు) కట్ట ఇరువైపులా ఉన్న ముళ్లపదలను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా కలామ్స్ ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా లోడీ సంస్థ కోఆర్డినేటర్స్ కిరణ్ రెడ్డి, ఎన్.వీరబాబు హాజరై వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికై మా సంస్థను ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగపడే విధంగా మా సంస్థ ద్వారా పంట కాలువలను, చెరువు కట్టలను శుభ్రం చేయడం జరుగుతుందని అన్నారు, అదేవిధంగా రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని, దాని ద్వారా ప్రజలకు పౌష్టికాహారం లభిస్తుందని, పర్యావరణాన్ని రక్షించవచ్చని, రైతులకు వారు సూచించారు, రైతుల అభివృద్ధి కోసం మా సంస్థ ఎల్లవేళల కృషి చేస్తుందని వారు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోడి సంస్థ మండల కోఆర్డినేటర్ జనగాం రమేష్, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి భాష మియా, గ్రామ పెద్దలు వట్టే తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉడుగుల వెంకటేశ్వర్లు, మంద యాకన్న,ఆకుల రాజన్న, కలామ్స్ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, కోశాధికారి పెళ్లి ప్రభాకర్, గుల్లపల్లి స్వామి, కుక్కల సతీష్, రాజన్న,గుల్లపల్లి వెంకన్న, కసర బోయిన కట్టయ్య, రాజకుమార్, తోటకూరి కోటి, ఎండి యాకూబ్,రహీం, ఆకుల ముత్యాలు, బుంబత్తుల రాజు, కుక్కల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి ద్రాక్షాయణి

**చెన్నారావుపేట మార్చి 1 (తరంగాలు)**

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) టెస్టులో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చిలపాక ద్రాక్షాయణి ఎంపికైనట్లు హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు.నాలుగేళ్ల పాటు సంవత్సరానికి 12000 చొప్పున 48000 స్కాలర్షిప్ విద్యార్థికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతుందని తెలిపారు.ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిభా



పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తుందని, ఎనిమిదో తరగతి చదువుతున్న ద్రాక్షాయణి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి ద్రాక్షాయణిని హెచ్ఎం జయతోపాటు, ఉపాధ్యాయులు శశిధర్, బాలాజీ రావు, ఏ ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి,జి. సుందర్, సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహిద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ నమస్తే తెలంగాణ పత్రిక మహబూబాబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 01 (తరంగాలు)**

నమస్తే తెలంగాణ పత్రిక మహబూబాబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్ రఘు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా ఆయన ఇంటికి వెళ్లి (టియుడబ్ల్యూహెచ్)143 నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో (టియుడబ్ల్యూ జేహెచ్) 143 జిల్లా నాయకులు మద్దినేని గుట్టయ్య, గాడిపెల్లి శేఖర్,బిక్షపతి. మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నల్లకుంట్ల కరుణాకర్, ఉపాధ్యక్షులు అమ్మటి వెంకన్న,రసూరి లక్ష్మయ్య, తప్పేట్ల రాజు,గుంటి శ్రీధర్, మొహమ్మద్ గౌస్, షేక్ యాకుబ్,సత్యనారాయణ, మోహన్, నవీన్. మనోహర్ తదితరులు ఉన్నారు.

# మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"మురళీ నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా మార్చి 01 (తరంగాలు)**



మహబూబాబాద్ జిల్లాలో ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని మరియు కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను కాపాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కూడా తాను ప్రతి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యతలకు భరోసా ఇస్తూ ముందుండి నడిపించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుమల రేవంత్ రెడ్డి కీ మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు మర్యాదపూర్వకంగా కలిసి విన్నపించుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్.

# తాటిపల్లి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మార్చి 1(తరంగాలు):**



కొత్తగూడెం కూలి లైన్ లోని “సరస్వతి శిశు మందిరం”లో ఉన్న విద్యార్థులకు తాటిపల్లి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం లక్ష రూపాయల విలువైన నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ సంపాదించిన సంపద నుంచి కొంత నిరుపేదలకు ఖర్చు చేస్తే శుభాలూ చేకూరుతాయి అని అన్నారు. గత ఇరువై సంవత్సరాల నుండి అనేక మంది నిరుపేద విద్యార్థులకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్న తాటిపల్లి ట్రస్టును అభినందించారు. అనంతరం తాటిపల్లి సేవా ట్రస్ట్ కార్యదర్శి తాటిపల్లి రోహిత్ మాట్లాడుతూ తమ తాత తాటిపల్లి లక్ష్మీ నారాయణ స్థాపించిన ట్రస్ట్ ద్వారా ఆయన ఆశయాలకు అనుగుణంగా సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లి రాజేశ్వరరావు నాగభూషణం స్కూల్ ప్రిన్సిపాల్ స్రవంతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## బి. ఆర్. ఎస్. మాజీ సర్పంచ్ బానోత్ లాలును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





**చెన్నారావుపేట మార్చి 1 (తరంగాలు)** చెన్నారావుపేట మండలంలోని గ్రామం జీడిగడ్డ తండా మాజీ బి. ఆర్.ఎస్. సర్పంచ్ బానోత్ లాలు తల్లి భాను చిన్ని ఇటీవలె గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, మండల యూత్ కన్వీనర్ కంది చైతన్య రెడ్డి. మాజీ ఎంపిటిసి . గుగులోతు మోహన్. ఉప సర్పంచ్ చక్రు .మాజీ సర్పంచి పెరుమాళ్ళ శ్రీధర్ రెడ్డి మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు. చింతకింది అశోక్ ఎండి మదర్ . భూక్య గణేష్ భూక్య తులసి . బానోతు బిక్య .బానోతు కాంతి కిరణ్. గుగులోతు రమేష్. భూక్య హరియా. గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## అగ్రకుల నాయకులకు రోజులు దగ్గర పడ్డాయి

**-బీసీ యువజన నాయకుడు లోడి రాజు గౌడ్**

**-బీసీ నినాదం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్నపై కక్షగట్టి కాంగ్రెసు నుంచి సస్పెండ్ చేయించినారు.**



**ఆలేరు ఆర్సీ, మార్చి 01(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం శనివారం రోజు బీసీ యువజన నాయకులు లోడి రాజు గౌడ్ పత్రికల వారితో మాట్లాడుతూ శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్నని కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసినట్లు వస్తున్న ప్రకటనలను ఆయన ఖండించారు.రాజకీయాలు అగ్రకులాల సొత్తు కాదని మేము ఎంతో మాకు అంత అని బీసీ నినాదాన్ని ఎత్తుకున్న తీన్మార్ మల్లన్నపై కక్షగట్టి కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయించిన అగ్రకుల నాయకులకు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు . తీన్మార్ మల్లన్న చెప్పిన మాట నిజం చేస్తాం అని ఈ రాష్టానికి చివరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పిన మాట నిజం చేసేదాక నిద్ర పోయే ప్రసక్తేలేదని అన్నారు . బీసీలంత తీన్మార్ మల్లన్నకి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు . తీన్మార్ మల్లన్న ఏమి నిర్ణయం తీసుకున్న మేము త్రికరణ శుద్ధిగా పాటించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు .

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామిఅఖండ జ్యోతి గురించి దేవస్థానం కార్యనిర్వాహక అధికారికి వినతిపత్రంఅందచేత

**అందచేసిన బిజెపి యాదగిరిగుట్ట శాఖ**



**ఆలేరు ఆర్సీ, మార్చి 01(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహక అధికారికి అఖండ జ్యోతి గురించి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా లక్ష్మీ నరసింహ స్వామి యొక్క బ్రహ్మోత్సవాల ప్రారంభ సమయంలో హైదరాబాద్ లోని బర్కత్ పురా నుండి యాదగిరిగుట్ట వరకు అఖండ జ్యోతిని తీసుకురావడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ యొక్క స్వామి వారి ప్రతిమను గతంలో చెక్ పోస్ట్ దగ్గర ఏర్పాటు చేసేవారు. యాదాద్రి ఆలయం పునర్నిర్మాణం తర్వాత అక్కడ ఈ యొక్క ప్రతిమ పెట్టేందుకు వీలు లేకుండా నిర్మాణం చేసినారు. అప్పటి నుండి ఆ యొక్క ప్రతిమలను నిమజ్జనం చేయడం లేదా తిరిగి తీసుకెళ్లడం జరుగుతుంది. దీనివల్ల భక్తుల యొక్క మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటాయి. గతంలో కూడా చాలాసార్లు ఈ విషయం మీద అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయితే శనివారం రోజు దేవస్థాన కార్యనిర్వాహక అధికారిని కలిసి ఆ యొక్క ప్రతిమలను సింహద్వారం వద్ద ఏర్పాటు చేయాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. మరియు పాత ఘాట్ రోడ్ ను నిలిపివేయడం ద్వారా ఆ యొక్క ప్రాంతం అభివృద్ధికి దూరంగా ఉంది.అయితే ఈ యొక్క రోడ్డును తిరిగి ఒకప్పుడు ఎలా ఉందో అలానే రాకపోకలు కొనసాగించాలని కోరడం జరిగింది .

# తెల్ల రేషన్ కార్డు వాళ్లు లేబర్ ఇన్సూరెన్స్ పొందండి

**-బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మార్చి 1(తరంగాలు):** తెల్ల రేషన్ కార్డు ఉన్నవాళ్లు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కూడా పొందవచ్చునని ఐదేళ్లకు కలిపి చెల్లించాల్సింది కేవలం రూ. 110 మాత్రమే ఉంటుందని ఈ కార్డు ఉంటే అనేక ప్రయోజనాలు పొందవచ్చునని కేంద్రం ఇచ్చే ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీదేవిపల్లి మండల బిజెపి అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్డు పొందటం ఎలా దాని వలన లభించే బెనిఫిట్స్ వివరాలను వివరించారు. లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కావాలంటే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ లేబర్ ఇన్సూరెన్స్ కార్డును పొందవచ్చునని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం ఈ అవకాశం లేదన్నారు. ఏడాదికి రూ.22 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని ఐదు సంవత్సరాలకు కలిపి ఒకేసారి ఈ డబ్బులను చెల్లించాలని మొత్తం రూ.110 అవుతుందని తెలిపారు. 18 నుంచి 55 ఏళ్ల వయసు ఉన్న స్త్రీ పురుషులు అర్హులన్నారు. రేషన్ కార్డు ఆధార్ కార్డు జిరాక్స్ జత చేయాలని బ్యాంకు చలానా జత చేసి జిల్లా లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలన్నారు. దీని వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000 అందుతాయని అలాగే ప్రమాద వశాత్తూ మరణిస్తే రూ. 6,00000 ఇన్సూరెన్స్ అందుతుందని వివరించారు. ఒక ఇంట్లో ఇద్దరు అడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా రూ. 30,000లు అందుతాయని ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు రూ.30,000 చొప్పున వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ లేబర్ ఇన్సూరెన్స్ కోసం మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ ఆఫీసర్) మీ దగ్గరలో ఉన్న బిజెపి కార్యకర్తలను సంప్రదించాలని కోరారు. ఈ పథకంలో కార్మికులు మాత్రమే అనుకుంటారని కానీ తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులు అవుతారని తెలిపారు. వెంటనే మండలంలోని లేబర్ ఆఫీసర్ ని లేని పక్షంలో మండల బిజెపి కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. వివరాలకు సెల్: 8074355572 సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లారపు శ్రీనివాస్ రావు రావుల రాము శివాజీ కవిత రఘు అరుణ రాజేష్ పవన్ కళ్యాణ్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి హైస్కూల్లో స్ఫూర్తి కార్యక్రమం







**-విద్యార్థులు జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని ఒత్తిడిని జయించాలి వక్తలు**

**చెన్నారావుపేట మార్చి 1 (తరంగాలు)** రాష్ట్రంలోనే తొలిసారిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో జీవన నైపుణ్యాలు, మానసిక వికాసం పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టారు. సీనియర్ సిటిజన్ ఫోరం సహకారంతో ఏర్పాటుచేసిన స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు జీవన నైపుణ్యాలు , మానసిక వికాసం పై, కెరీర్ గైడెన్స్ మరియు కౌన్సిలింగ్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ పురస్కారాలు పొందిన కవి, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు ములుక సాంబయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకొని ఎన్ని సమస్యలు ఎదురైనా వాటిని తట్టుకుని సమయస్ఫూర్తితో జీవితంలో రాణించాలని కోరారు. జీవన నైపుణ్యాల అభివృద్ధి కోసం యూనిసెఫ్, డబ్ల్యూ ఎచ్ వో, యునెస్కో విద్యార్థులలో జీవన నైపుణ్యాల పెంపుదల కోసము 10 రకాల కార్యక్రమాలను సూచించిందని వాటి గురించి వివరించారు. విద్యార్థులు సహానుభూతి, భావ ప్రసార సామర్థ్యం, ఒత్తిడిని తట్టుకోవడం, యుక్త వయసులో ఎదురయ్యే సమస్యలను అర్థం చేసుకోవడం, సృజనాత్మక ఆలోచన నైపుణ్యం,నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం, సమస్య పరిష్కార నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన ధోరణి, పరస్పర వ్యక్తిగత సంబంధాల నైపుణ్యం ఎలా కలిగి ఉండాలో వివరించారు. విద్యార్థులు కోపం,భయం, ద్వేషం, ఈర్ష్య, అసూయ, ప్రతీకారం లాంటి లక్షణాలను విడనాడి ఉత్తమమైన జీవన విలువలను కలిగి ఉండాలని ఉద్బోధించారు. పరీక్షలు అంటే భయపడటం మానుకోవాలని, క్రమశిక్షణతో అర్థవంతంగా చదవాలని వివరించారు. స్ఫూర్తి కార్యక్రమ పరిశీలకులుగా పాల్గొన్న వ్యవసాయ విస్తరణ అధికారి టి. శశి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, లక్ష్యాలను ఏర్పరచుకొని సాధన చేయాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యార్థి జీవితాన్ని గడపాలని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చుటకు పాటుపడాలని కోరారు. హెచ్ఎం జయ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకొని మానసిక వికాసంపెంపొందించుకోవాలని, చదువుతో పాటు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని కోరారు. ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులు పాఠ్య, పాఠ్యేతర, సహ పాఠ్య కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని మండల స్థాయి నుండి జాతీయ స్థాయికి వెళ్లారని, రాబోయే పదవ తరగతి పరీక్షలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.

# ఇంటింటా మహిళా దినోత్సవం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 01 (తరంగాలు)** మార్చి 8 వ తేదీన ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఇంటింటా జరుపుకుందాం. ప్రతి ఇంట్లో ప్రతి మహిళను గౌరవంగా సన్మానిద్దాం. మా ఇంట్లో మేము సిద్ధం, మీ ఇంట్లో మీరు సిద్ధమేనా!ప్రతి ఇంట్లో మహిళలు పొద్దున లేచింది మొదలు సాయంత్రం నిద్రపోయే వరకు కుటుంబపరమైన అన్ని పనులు చేస్తూ కుటుంబ సభ్యుల అన్ని అవసరాలను తీరుస్తూ చక్కని ఆహారాన్ని వండి వడ్డిస్తున్నారు. కుటుంబ సభ్యుల అందరి ఆరోగ్యాన్ని కాపాడుతూ, ఆనందాన్ని పంచుతూ ఆయుష్షుని పెంచుతున్నారు. ప్రతి ఇంట్లో స్త్రీలు వెల కట్టలేని నా శ్రమ చేస్తున్నారు. అయినా మహిళలపై చిన్న చూపు వారి చిరునామాగా మారింది. విద్యా, ఉద్యోగ, వ్యాపార, ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక తదితర అన్ని రంగాల్లో చాలామంది మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళలపై గృహహింస, సామాజిక హింస, హత్యలు, అఘాయిత్యాలు, అత్యాచారాలు, వేధింపులు రోజురోజుకి పెరుగుతూనే ఉన్నాయి. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడంలో సమాజంతో పాటు ప్రభుత్వాలు కూడా పూర్తిగా విఫలమవుతున్నాయి. మహిళా సాధికారిత ఎండమావి గానే మిగిలిపోతుంది. వివిధ హోదాల్లో ఉన్న పురుషులు ప్రపంచ మహిళా దినోత్సవం రోజున సభలు సమావేశాలు పెట్టి మహిళలను ఘనంగా సన్మానిస్తూ, పొగుడుతూ ఆకాశానికి ఎత్తుతున్నారు. ఆ మరుక్షణమే సమాజంలో, కుటుంబంలో మహిళల పట్ల వివక్షత, అణిచివేతకు పాల్పడుతూ పురుషాధిక్యతను ప్రదర్శిస్తున్నారు. స్త్రీ పురుషుల సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన గుర్తింపు అనేవి చట్టాలకు మాత్రమే పరిమితమైనవి. సమాజాన్ని, ప్రజలను చేరలేకపోయాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం రోజున ప్రతి ఇంట్లో ప్రతి మహిళను ఆ ఇంట్లో పురుషులు ఘనంగా సన్మానించడం ద్వారా ఆ ఇంట్లో ఉన్న పురుషులు, యువకులు, పిల్లలకు మహిళల పట్ల గౌరవం, వారి శ్రమ పట్ల అవగాహన కలిగించడానికి ఇది ఒక అవకాశంగా, సాధనంగా విశ్వ సమాజం భావిస్తుంది. దీనిపై సమాజంలో చర్చకు, ఆచరణకు ఆహ్వానిస్తున్నాం. అన్ని ప్రాంతాల్లో, అన్ని చోట్ల, అన్ని స్థాయిలలో చర్చ చేస్తూ ఆచరించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. సమాజ మార్పుకు నాంది పలుకుదాం. .

విశ్వ సమాజం...

విశ్వ జంపాల. విశ్వ సమాజం... వ్యవస్థాపకులు.

వాట్సాప్ నెంబర్, 7793968907.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# వర్గీకరణ విజయం మాదిగ అమరులకు అంకితం

**-మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన**
**-ఎమ్మార్పీఎస్ నాయకులు, బీసి సంఘాల నాయకులు**



**ఆలేరు ఆర్సీ, మార్చి 01(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రతి సంవత్సరం మార్చ్ 1వ తేదిని ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అశు వులు బాసిన మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవంగా పాటిస్తూ మాదిగ అమరులకు నివాళి అర్పించడం జరుగుతుంది.అందులో భాగంగా ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో మాదిగ అమరుల చిత్రపటాలకు నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ మాదిగ అమరవీరుల త్యాగాలను, మాదిగ జాతి మరువదు అని సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకోవచ్చు అని తీర్పునిచ్చిన వెంటనే ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఢిల్లీ లోనే 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు, ఆ విజయాన్ని అంకితం ఇస్తున్నామని సుప్రీంకోర్టు సాక్షిగా ప్రకటించారు అని మాదిగ అమరవీరుల ఆశయాలు సాధించడం అంటే వర్గీకరణ విజయాన్ని మాదిజాతికి, భవిష్యత్ తరాలకు, అందించడమే నిజమైన నివాళులు అని తెలంగాణ రాష్ట్రంలో అమలుకు తెలంగాణ ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ముందుకు సాగడం హర్షనీయమని ఎస్సీ వర్గీకరణ ఏబిసిడిలుగా అమలు చేయాలని సంపూర్ణంగా శాస్త్రీయంగా ఎస్సీల్లో 58 కులాలకు సమాన న్యాయంగా అమలు చేయాలి అని అన్నారు. 'వీరులకు మరణం లేదు. జగతి ఉన్నంత కాలం స'జీవంగా జీవించే ఉంటరు.' అని అమరుల త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదని పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదు అని అమరులు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం మందకృష్ణ మాదిగ సారథ్యంలో మాదిగ అమరుల యాదిలో ఆశయాల దారిలో శ్రమిస్తాం. భవిష్యత్తు తరాలకు అమరుల త్యాగాలను చరిత్రగా అందిస్తాం అని వర్గీకరణ పోరాటంలో అశువులు బాసిన తెలబండ్ల రవి మాదిగ, సిర్రా నాగేశ్వరరావు మాదిగ, మీరా సాహెబ్ మాదిగ,గింజారపు ప్రభాకర్ మాదిగ,పొన్నాల సురేందర్ మాదిగ,నడిమిండ్ల దామోదర్ మాదిగ,ములుగు మహేష్ మాదిగ,దర్శనాల భారతి మాదిగ,పెద్దాడ ప్రకాష్ రావు మాదిగ,యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాశారు వారందరికీ నివాళులు అర్పిస్తున్నాం వారు చేసిన త్యాగాలను యాది చేస్తూ ఘనంగా స్మరిస్తున్నాం. 30 ఏండ్లు, ఒక తరం ఈ ఉద్యమంలో భాగమై 'మందకృష్ణన్న' పిలుపు మేరకు శ్రమించారు. వారందరికీ ఉద్యమ జేజేలు పలుకుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల ఇంచార్జ్ మందుల లింగ స్వామి మాదిగ, మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ,
సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, వేముల నర్సింహ్మా మాదిగ, బీసి సంఘం నాయకులు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ,వెనుక బడిన వర్గాల సిద్ధాంత నాయకుడు భువనగిరి బ్రహ్మ చారి,గాయకులు గంధమల్ల శివ శంకర్ మాదిగ,ఎలగందుల విజయ్ పద్మశాలి ,శిగ మల్లేష్ గౌడ్, గజ్జెల్లి పవన్ మాదిగ,జి గణేష్ మాదిగ, ముత్తయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్పీ ఆధ్వర్యంలో మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం

**-రిజర్వేషన్లలో జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ అమలు జరిగినప్పుడే మాదిగ అమరుల ఆత్మకు శాంతి**



**ఆలేరు ఆర్సీ, మార్చి 01(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఆగస్టు 1న ఎస్సీల వర్గీకరణ కనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో వర్గీకరణ పోరాటం విజయం సాధించిందని అది మాదిగ అమర వీరులకు అంకితమిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారని ఎమ్మెస్పి, ఎమ్మార్పియస్ నాయకులు అన్నారు . శనివారం రోజు భువనగిరి పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ విగ్రహం దగ్గర ఎమ్మెస్పి ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీల వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటంలో మాదిగ బిడ్డలు తమ ప్రాణాలు జాతి భవిష్యత్తు కోసం అర్పించారని ఆ అమరుల త్యాగాల ఫలితంగా నేడు వర్గీకరణ సాధించామని అన్నారు. ప్రాణ త్యాగం చేసిన అమరులను త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి ఒకటి న మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుతామని ఆయన తెలిపారు. యస్సీ వర్గీకరణ ఏ బి సీ డి లుగా శాస్త్రియంగా అమలు జరిగినప్పుడే అమరులకు నిజమైన నివాళి అని అమలు జరుగేదాకా మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో ఉద్యమిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎం ఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, యం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు బండారు రవివర్ధన్ మాదిగ, సీనియర్ నాయకులు పందుల భిక్షపతి మాదిగ,గజ్జెల్లి పవన్ మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ, జాలిగాం రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా డైరెక్టర్ అతికమ్ గిరి సేవలు అభినందనీయం

**-కేజీ కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుబొలగాని జయరాములు గౌడ్**



**ఆలేరు ఆర్సీ, మార్చి 01(తరంగాలు):** చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని ఆట్టి వృత్తిలో పనిచేస్తున్న గీతా కార్మికులు నిత్యం దినదిన గండంగా ప్రమాదం అంచున తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని వారు తమ కుటుంబాలకు భరోసా ఇవ్వడం కోసం పోస్ట్ ఆఫీస్ లో యాక్సిడెంటలు బీమా పథకాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలోని గీత కార్మికులు అందరూ నమోదు చేసుకొని ఉపయోగించుకోవాలని దానివల్ల కొంత భద్రత కుటుంబాలకు ఉంటుందని ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో 150 మంది గీత కార్మికులకు పోస్ట్ ఆఫీస్ లో యాక్సిడెంటలు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించిన కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సంస్థ. డైరెక్టర్ డాక్టర్ అతికము గిరి సేవలు అభినందనీయమని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అన్నారు. ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో శనివారం రోజున ఇటీవల గ్రామంలో గీత వృత్తి చేస్తున్న 150 మంది గీత కార్మికులకు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా మరియు కల్లు గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథల సహకారంతో యాక్సిడెంటల్ గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని చేర్పించడం జరిగింది.
శనివారం రోజు సంఘం కార్యాలయంలో గీత కార్మికులందరికీ పాలసీ బాండ్లను కే.జీ.కే.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు. కనా సంస్థ డైరెక్టర్ అతికం గిరి, ప్రతినిధి నాతి గణేష్, కేజీ కేసు మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్, సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ల చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.ఈ సందర్భంగా గీత కార్మికుల కోరిక మేరకు కనా డైరెక్టర్ డాక్టర్ అతికం గిరి కల్లు గీత కుటుంబాలలోని పేద మహిళలు కుట్టు మిషన్ శిక్షణ పొందడం కోసం కావాల్సిన కుట్టు మిషన్ల కొనుగోలు కోసం లక్ష రూపాయలు విరాళంగా తన తండ్రి డాక్టర్ అతికం పాండరి స్మారకార్థం చెక్కును సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్యకి అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం తరపున దాత అతికం గిరికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు అందరూ కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో అధిక మొత్తంలో నిధులు కేటాయించి వారికి సబ్సిడీ రుణాలను అందించాలని వృత్తి రక్షణ చర్యలను చేపట్టాలని రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియాలకు నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు తక్షణమే అందించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం, సంఘం మాజీ అధ్యక్షులు పొన్నగని జహంగీర్ గౌడ్, గ్రామ సంఘం ఉపాధ్యక్షులు నాతిరాజు గౌడ్,కార్యదర్శి బొడిగ వెంకన్న గౌడ్, డైరెక్టర్లు నాతి బాలరాజు గౌడ్, లోడే శ్రీనివాస్ గౌడ్, బత్తిని నరసయ్య గౌడ్,రంగా స్వామి గౌడ్, పంజాలకృష్ణమూర్తి గౌడ్, బూడిద నాగరాజు గౌడ్, పోతాగాని మల్లేష్ గౌడ్, బూడిది శేఖర్ గౌడ్, పెద్ద సంఖ్యలో గీత కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడిగా శబ్నవిస్ నరసింహారావు నియామకం



**ఆలేరు ఆర్సీ, మార్చి 01(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య, గ్రామ శాఖ కార్యవర్గంలో గ్రామ ఉపాధ్యక్షుడిగా శబ్నవిస్ నరసింహారావుని నియమించడం జరిగింది. పాల్గొన్నవారు సీనియర్ నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి, గడ్డం స్వామి,పరకాల రాంబాబు, బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్, తదితరులు పాల్గొన్నారు.

## అఖండ జ్యోతి రథయాత్రకు స్వాగతం పలికిన వడాయిగూడెం ప్రజలు

**మంగళహారతులతో మహిళలు ఘన స్వాగతం**



**ఆలేరు ఆర్సీ, మార్చి 01(తరంగాలు):** తెలంగాణ తిరుపతి దేవస్థానం శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి యాదగిరిగుట్ట వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం రోజు 31వ అఖండ జ్యోతి రథయాత్రకు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , టి యు డబ్ల్యూ జె రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ ముఖ ద్వారం వద్ద గ్రామ మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అఖండ రథయాత్రకు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని హైదరాబాద్ బర్కత్ పురా నుండి అఖండ జ్యోతి రదయాత్ర రావడం జరుగుతుంది. ఈ యాత్రకు మా గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , గ్రామ మాజీ సర్పంచ్ రాసాల అమృత నరసింహ యాదవ్ , కల్లెం కృష్ణ గౌడ్ , జక్కుల చంద్రయ్య , బబ్బూరి సురేష్ గౌడ్ , సుక్కల సత్యనారాయణ , కోట చంద్రశేఖర్ , ముద్దసాని ఉపేందర్ గౌడ్ , సుక్కల దుర్గేష్ , గుండు రవి , నోముల నరసింహ మరియు గ్రామ మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్

**-సీఎం రేవంత్ రెడ్డి కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీలు.**
**-వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయ అనుమతులు రావడం కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 01 (తరంగాలు)** ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డినీ నిన్న హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సిఎం నివాసం నందు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు కావ్య, బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, లక్ష్మణ్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు,కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దోమ్మాటి సాంబయ్య, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేసిన అన్నం బ్రహ్మారెడ్డి





**జఫర్గడ్ ప్రతినిధి,మార్చ్ 1, (తరంగాలు):** మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన సోన్నాయిల రవి నారాయణ,చేరిపెల్లి కొమురయ్య మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాలకు ఆర్థిక సహాయంగా 5000 లలిరూపాయలను, 50 కిలోల బియ్యంను అందించిన మన ప్రియతమా నాయకులు స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి వారికి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రాపర్తి చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు గౌడ సంఘ సర్పంచ్ గుండెబోయిన సతీష్, నక్క అజయ్, పనికేర ఎల్లయ్య, గాదె సంపత్ మరియు విద్యకమిటి చైర్మన్ వేల్పుల కుమార్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిడ్డి రాజహంస, దాసరి ఎల్లయ్య, కొంతం సోమయ్య, అన్నెపు కుమారస్వామి, పులిగిళ్ళ కుమార్, నక్క సోమయ్య, సోన్నాయిల ప్రభాకర్, బండి సత్తయ్య, కుక్కల మల్లయ్య, పడిశాల ఐలయ్య, పడిశాల కొమురయ్య, పడిశాల అశోక్,యవజన నాయకులు కూరపాటి రాజు , కసరబోయిన రాజు, గాదె లక్ష్మణ్, పాక చిరంజీవి, పనికర శోభన్, శాగా రాజు, అన్నెపు సంతోష్, కొంతం సారయ్య, గాదె వంశీ, గాదె రాజు, ఇల్లందుల నాగరాజు, కడియం నరేష్, గాదె అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా మాదిగ అమర వీరుల దినోత్సవం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 01 (తరంగాలు)**
గౌ, శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ లో మాదిగ అమర వీరుల దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్ పి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ పాల్గొని అమర వీరుల చిత్ర పటాలకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ గౌ, శ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమం ద్వారా SC వర్గీకరణ కోసం గత ప్రభుత్వాలను ముచ్చెమటలు పట్టించారు.SC వర్గీకరణ కోసం అనేక మంది ప్రాణ త్యాగం చేశారు.వారి త్యాగాల ఫలితమే ఈరోజు SC వర్గీకరణ కోసం చట్టం రాబోతుంది,వారి త్యాగాలను స్మరించు కుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహబూబాబాద్ పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది,పట్టణ అధ్యక్షులుగా శేషం కిరణ్ కుమార్ పట్టణ అధికార ప్రతినిధి అంబాల కపిల్( సాయి), పట్టణ ప్రధాన కార్యదర్శి పడిశాల మహేందర్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య, ఎమ్మెస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొలెపాక ప్రవీణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, ఎం ఎం ఎస్ మహిళా జిల్లా సీనియర్ నాయకురాలు ఇనుగుర్తి మణి , ఎంఎస్పి మహిళా జిల్లా అధికార ప్రతినిధి బోడ సుమిత్ర, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధికార ప్రతినిధి మంద సావిత్రి, ఎం ఎస్ పి మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పులి సోమయ్య,మండల ఇన్చార్జి పులి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## సోమారపు వీరాస్వామి వెల్ఫేర్ సొసైటీ తొమ్మిదోవ వార్షికోత్సవ సందర్బంగా సేవారత్న ఆవార్డ్ పంపిన కార్యక్రమం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 01 (తరంగాలు)**
ముఖ్య అధిదులుగా పాల్గొన్నా మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపెల్లి ఉపేంద్రం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సామాజిక ఉద్యమాలతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలతో తన జీవాతాంతం కృషి చేస్తున్న వ్యక్తి సోమరపు వీరాస్వామి అని ముందుగా తన కుటుంబంలో ముందుగా తన బిడ్డను డాక్టర్ గా చేసి తన సతిమని యాకమ్మా ని, పి హెచ్ డి.చేయించి ప్రభుత్వం ఉపాధ్యాయరాలుగా ఎంతో మంది కి స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్న వీరాస్వామి ని అభినంధించి భవిష్యత్తులో ఇంకా మంచి కార్యక్రమాలు చెయ్యాలని మనసారా కోరుకుంటూన్నాను అని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబరీష, బీసీ సంక్షేమ సంగం జాతీయ ప్రధాన కార్యదర్శి శంతన్ రామరాజు, ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, అడ్వకేట్ దర్శనం రామకృష్ణ, పార్నాంది రామయ్య, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు ఉపాధ్యాయులు హల్య నాయక్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ కార్యదర్శి, కొండ్రా ఎల్లయ్య, సూర్య కంటి దావఖన రామరావు,మందుల రఘు,అంబాల కృష్ణయ్య సూర్నపు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యకు ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిదర్శనం. చైర్ పర్సన్ జయలక్ష్మి





**-ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ అనిల్ కుమార్ రెడ్డి**

**ఆలేరు ఆర్సీ, మార్చి 01(తరంగాలు):** ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అవార్డ్స్ ఎక్సెన్స్ వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని ఏకె పాలెస్ నందు ఘనంగా నిర్వహించారు. మార్చి 1-2025 విద్యలో అత్యుత్తమ ప్రతిభ చూపే రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తమ విద్యార్థులు మరియు అధ్యాపకులు విజయోత్సవాలను పురస్కరించుకొని అవార్డు ఎక్సలెన్స్ వేడుకను ఘనంగా నిర్వహించింది. వేలాదిమంది తల్లిదండ్రులు మరియు విద్యార్థులు హాజరైన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం చేశారు. నాణ్యమైన విద్య ద్వారా గ్రామీణ ప్రాంతాలను సాధికారిక చేయడంలో పాఠశాల యొక్కముఖ్య తిరుగులేని నిబంధన ప్రదర్శించింది. విద్యారంగం పట్ల మక్కువ గల విద్యావేత్త చైర్మన్ తీగల జయలక్ష్మి దర్శిని కథతో కూడిన నాయకత్వంలో ప్రెసిడెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జిల్లా విద్యా రంగాన్ని చాలా మెరుగుపరిచింది . అత్యున్నతమైన సౌకర్యాలు, అనుభవం కలిగిన అధ్యాపకుల ద్వారా పాఠశాల గ్రామీణ మరియు పట్టణ విద్య మధ్య అంతరాన్ని తగ్గించింది. ఈ వేడుకలకు



ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,అతిధులుగా విద్యావేత్త అంజలి గుప్తా,డిఇఓ సత్యనారాయణ, విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర తెలంగాణ అధ్యక్షులు మధుసూదన్, మండల విద్యాశాఖ అధికారి నాగవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే కుంభమ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చదువులో ఎక్కడ ఏకాగ్రత నిబద్ధత అంకితభావానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ఎదగడానికి ఇతరులకు సహాయం చేసేలా ప్రోత్సహించారు ప్రముఖ విద్యావేత్త బాలాజీ విజేతలను అభినందించి పాల్గొన్న వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచారు. ఈ అవార్డు ఎక్సలెన్సీ ముఖ్యంగా పిల్లలకు హాజరు పట్ల క్రమశిక్షణ స్పీడ్ మ్యాచ్ ఇడాక్ ప్రోగ్రాం అబాకస్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్లో ప్రతిభపరచినటువంటి విద్యార్థులకు అవార్డ్స్ ఇచ్చి, రంగోలి మాస్టర్ పోటీల్లో పాల్గొన్న తల్లిదండ్రులకు కూడా అవార్డులు పంపిణీ చేశారు. రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్స్లో జరిగిన స్పోర్ట్స్ లో ఏ హెచ్ పి ఎస్ ప్రధాన షీల్డ్ గెలుచుకోవడంతో పాఠశాల యొక్క స్పోర్ట్స్ మీట్ ముగిసింది. ఆ తర్వాత ఐఐటి విద్యార్థులు రన్నర్ అప్పగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నృత్యాలతో సహా విద్యార్థుల వినోదభరితమైన ప్రదర్శనలు మరియు అందరినీ అలరించారు. భవిష్యత్ తరాల మనస్సులను రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు. నాణ్యమైన విద్యకు పాఠశాల యొక్క నిబద్ధత కారణంగా ఈ ప్రాంతంలో అకాడమిక్ ఎక్సలెన్సు కేంద్రంగా రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఖ్యాతి గడించింది. విద్య ద్వారా గ్రామీణ ప్రాంతాలకు సాధికారత కల్పించడం ద్వారా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జీవితాలను మార్చడమే కాకుండా దేశం యొక్క ఎదుగుదల మరియు అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో గ్రంథాల చైర్మన్, అవేజ్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,ప్రెసిడెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డీన్ డాక్టర్ వెంకట్ , అడ్మిన్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్స్ మరియు అధ్యాపకులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ వాడ సమస్యలపై ఎమ్మెల్యే కుంభంకు వినతి పత్రం అందజేసిన పిట్టల బాలరాజ్


**త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, మార్చి 01(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలోని హనుమాన్ వాడలో పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిట్టల బాలరాజు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడలో గుట్ట ప్రాంతంలో నివాసముంటున్న రెండు వందల మంది సమస్య వాటర్ సమస్య ఉన్నందున వేసవి కాలం సందర్భంగా ఒక బోరు పైప్ లైన్ తో 3 ఏరియాలలో వేసి మినీ ట్యాంక్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ప్రజల అవసరాలను పరిష్కరిస్తామని అనిల్ కుమార్ రెడ్డి సమస్యను పర్యవేక్షణ చేసి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపినట్లు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ పిట్టల బాలరాజ్ తెలిపారు. ఈ ప్రాంతంలో వాటర్ సమస్య సంవత్సరం నుంచి ఉన్నదని గతంలో మినీ ట్యాంక్ పైప్ లైన్ ఉండేది సిసి రోడ్ వేసిన సందర్భంగా తొలగించడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత అక్కడ ప్రజలకు పైపులైను బోరు మినీ ట్యాంక్ సమస్య ఏర్పడిందని అమ్మ కుంట్ల పోయే రోడ్లో బోర్ వేసి అక్కడి నుండి పైప్ లైన్ ద్వారా ఫస్ట్ పాయింట్ ఆవుల లక్ష్మణ్ ఇంటి వరకు అలాగే మరొక లైన్ బోయిన్ కలమ్మ ఇంటిదగ్గర అలాగే తోట కూరి సత్తమ్మ ఇంటినుండి పైప్ వేసి వాటర్ సమస్య వేసవికాలం సందర్భంగా సమస్యను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి మజార్, టౌన్ సేవాదళ్ ప్రెసిడెంట్ డాకూరి ప్రకాష్, ఎండి జానీ, ప్రేమ్ కుమార్, వెంకటేష్, హరినాథ్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు





**-జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పని దినాలు పెంచి కూలీల సంఖ్య లక్ష్యం చేరాలి.**

**-రంజాన్ మాసంకు ఏర్పాట్లు పూర్తి చేయాలి.**

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 01 (తరంగాలు)**
శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని మండల స్పెషల్ ఆఫీసర్స్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ విస్తరణ అధికారులు, తహసిల్దార్స్ , సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేశామని, జిల్లాలో మొదటి సంవత్సరం 3196, ఒకేషనల్ 1199, మొత్తం 4395, మంది, రెండవ సంవత్సరం 3716, ఒకేషనల్ 1206, మొత్తం 4922,మొత్తం ( 9317) మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, మొత్తం (20 )పరీక్ష కేంద్రాలు, చీఫ్ సూపర్ డెంట్స్ 05, ఫ్లయింగ్ స్క్వాడ్ 1, ఇన్విజిలేటర్స్ 219, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అమలు చేస్తూ పక్కగా చర్యలు తీసుకున్నామని తెలిపారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పని దినాలు పెంచి కూలీల సంఖ్య లక్ష్యం చేరాలనీ, స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంజూరు అయిన పనుల వివరాలు నమోదు చేయాలని, సూచించారు, రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లాలో ఉన్న మసీదులలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గ్రామపంచాయతీ, పోలీస్, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, లేబర్, అగ్నిమాపక, సివిల్ సప్లై, తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో కలిసి రంజాన్ పండుగ మాసం విజయవంతం చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీర బ్రహ్మాచారి, సంబంధిత జిల్లా అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టెన్సెస్ (ఎన్ డి పి సి-ఆక్ట్) గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 01 (తరంగాలు)**

మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానూసరం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆడిటోరియం మహబూబాబాద్ నందు గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్- మహబూబాబాద్ నిర్వహించినటువంటి నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టెన్సెస్ (ఎన్ డి పి సి) అవగాహన కార్యక్రమం నందు ఉమెన్ పి ఎస్ ఎస్ ఐ ఆనందం మరియు షీ టీం సిబ్బంది హాజరైనారు.ఈ అవగాహన కార్యక్రమం నందు ఉమెన్ పి ఎస్ & షీ టీం ఎస్ ఐ హెచ్.ఆనందం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టెన్సెస్(ఎండి పిసిబిఆక్టు) గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ:-

మాదకద్రవ్యాల నిరోధానికి ఈ ఎన్ డి పి ఎస్ చట్టం ను 1985 చట్టం చేశారని ,1986 నుండి అమల్లో ఉందని,గంజాయి సహా ఇతర మాదక ద్రవ్యాలైన నల్ల మందు, కొకైన్, హెరాయిన్, చరస్, మార్ఫిన్, ఎల్ ఎస్ డి వంటి నిషేధిత మాదకద్రవ్యాల ఉత్పత్తి, విక్రయం, కొనుగోలు, రవాణా, ఎగుమతి, దిగుమతి, ప్రేరేపించడం, కుట్ర చేయడం వంటివి నేరాలుగా పరిగణిస్తారు.ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నేరం చేశాడని పోలీసులు ప్రాసిక్యూషన్ నిరూపించాల్సి ఉంటుంది.ఒకవేళ ఎవరైనా ఎన్ డి పి ఎస్ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తే. వారు తాము నేరం చేయలేదని నిరూపించుకోవాల్సి ఉంటుంది.ఒకవేళ ఈ కేసుల్లో ఇరుక్కుంటే బెయిల్ రావడం చాలా కష్టమనే చెప్పాలి కొంతమంది తెలిసి కేసుల్లో ఇరుక్కుంటారు. మరికొందరు తెలియక చిక్కుల్లో పడుతున్నారు.రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది.రాష్ట్ర పోలీసు వ్యవస్థ స్పెషల్ కోర్సులను ఏర్పాటుచేసి ఇటువంటి మాదక ద్రవ్యాలు రవాణా వినియోగం సాగు మొదలగున వాటిపై ప్రత్యేక నిగా ఉంచుతుంది. ఈ కేసుల్లో ఉన్నవారికి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు అధికారులు.ఇటువంటి కేసుల్లో నిందితులకు 10 నుండి 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా కూడా విధించడం జరుగుతుంది. ఈ గంజాయి మాదకద్రవ్యాల కేసుల్లో ఒక్కసారి అరెస్టు అయితే కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నిర్వహించే నేషనల్ ఇంటిగ్రేటెడ్ డేటాబేస్ ఆన్ అరెస్టేడ్ నార్కో-అ-పెండర్స్( నిధాన్) పోర్టల్ లో పేరు నమోదయిపోతుంది దాంతో వారికి పాస్పోర్ట్ జారీ చేయరు దాంతో విదేశీ యానం ఆశలకు నీళ్లొదులుకోవాల్సిందే.ఇలాంటి మాదకద్రవ్యాలు అలవాటు పడిన విద్యార్థులు యువకులు చదువులని వదిలేసి, సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారు. ఒకసారి దీనికి బానిసలు అయిన తర్వాత ఈ మాదక ద్రవ్యాలను సంపాదించడానికి ఎంతటి అకృత్యాలను చేయడానికి అయినా వెనకాడరు. కావున విద్యార్థులందరూ ఇటువంటి మాదకద్రవ్యాల సేవనం ఉచ్చులో పడకుండా తమ భవిష్యత్తును సక్రమ మార్గంలో నడిపించే చదువు పైన దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు. గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను ఎవరైనా మీ పరిసర ప్రాంతాల్లో వినియోగించిన రవాణా చేసిన ఉత్పత్తి చేసిన ఇతరులను సేవించమని ప్రేరేపించిన కుట్ర అట్టి సమాచారాన్ని పోలీసులకి తెలపడం ద్వారా మాదకద్రవ్యాల నిరోధాన్ని ఆపడంలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.అవగాహన కార్యక్రమం నందు గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లీలాదేవి గారు నర్సింగ్ కాలేజ్ అధ్యాపక బృందం,గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్ మరియు డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులుషీ టీం సిబ్బంది అరుణ,పార్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేసిన మహబూబాబాద్ పోలీసులు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 01 (తరంగాలు)**

అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసిన మహబూబాబాద్ టౌన్, సిసిఎస్ పోలీసులు, నిందుతుని వద్ద నుండి రూ.లు 8,500/- విలువ గల కిరాణా సామాన్లు, రూ.లు 1800/- నగదు, ఒక సెల్ ఫోన్, ద్విచక్ర వాహనం స్వాధీనం.గత కొంత కాలం నుండి మహబూబాబాద్, మరిపెడ, తిరుమలాయపాలెం ప్రాంతాలలో ఫెర్టిలైజర్ షాపులు, కిరాణా షాపులను టార్గెట్ చేసుకొని దొంగతనాలు చేస్తున్న తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండా హెచ్/ ఓ మహమ్మదాపురం కు చెందిన ఇస్లావత్ సురేష్ అనునతనిని పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ మరియు సిసిఎస్ పోలీసులు.ఇస్లావత్ సురేష్ అనునతను తాగుడుకు బానిస అయినాడు. ఇతను తాగుడుకి బానిస అవడంతో ఇతనిని తన తల్లిదండ్రులు, మరియు పెళ్ళాం కూడా పట్టించుకునేవారు కాదు. ఇంట్లో తల్లిదండ్రులు మరియు భార్య తాగుటకు డబ్బులు ఇవ్వకపోవడంతో తాళం వేసి ఉన్న షాపులను టార్గెట్ చేసుకొని గత సంవత్సరం మహబూబాబాద్ పట్టణంలోని కాసం ఫ్యాషన్ మాల్ లో దొంగతనం చేశాడు. అంతేకాకుండా వివేకానంద సెంటర్ లో ఉన్న వాసవి కిరాణం షాపు, నెహ్రూ సెంటర్ లో ఉన్న శ్రీ బాలాజీ కిరాణం మరియు డ్రై ఫ్రూట్ షాపు, మరిపెడ బంగ్లాలోని నాగార్జున ఫెర్టిలైజర్ షాపు, దనలక్ష్మి ఐరన్ షాపు మరియు తిరుమలాయపాలెం లోని ఒక ఇంటిలో దొంగతనాలు చేయడం జరిగింది. ఇతను ఇల్లు, షాపుల తాళాలు పగులగోట్టడానికి స్క్రూ డ్రైవర్ లను ఉపయోగించేవాడు. దొంగతనం చేసిన డబ్బులు తన తాగుడుకు ఉపయోగించేవాడు. అదేమాదిరి గత నెల 20 వ తారీఖున నెహ్రూ సెంటర్ లో ఉన్న శ్రీ బాలాజీ కిరాణం మరియు డ్రై ఫ్రూట్ షాపులో బాదం, పిస్తా, ఖాజు వంటి ఇతర కిరాణా వస్తువులను దొంగిలించుకొని పోయి, వాటిలో కొన్నింటిని తన తాగుడుకు డబ్బులు అవసరం అయి అమ్మగా, మిగిలిన కిరాణా వస్తువులను కూడా ఈ రోజు మహబూబాబాద్ లో అమ్ముటకు వస్తుండగా, కురవి గెట్ దగ్గర వాహనాల తనిఖీ చేస్తున్న మహబూబాబాద్ టౌన్ మరియు సిసిఎస్ పోలీసులు అతన్ని పట్టుకోవడం జరిగింది. అతని పై ఖమ్మ, వరంగల్, విజయవాడ వంటి ప్రాంతాలలో కూడా కేసులు ఉన్నట్లు తెలిసింది.నిందితుని వివరములు ఇస్లావత్ సురేష్ తండ్రి: బొంది, వయసు: 35సం.లు, కులం:లంబాడ, వృత్తి: కూలి/ వ్యవసాయం, గ్రామం: ఇస్లావత్ తండా, హెచ్/ ఓ మహమ్మదాపురం, తిరుమలాయిపాలెం మండలం, ఖమ్మం జిల్లా స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరములు:

1) 8,500/- విలువ గల కిరాణా సామాన్లు
2)హెూండా యాక్టివా టూవీలర్,
3) సెల్ ఫోన్
4) నెట్ కాష్ 1800/-

నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న సీసీఎస్ ఇన్స్పెక్టర్ బి హతిరాం, మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ పి. దేవేందర్, సిసిఎస్ ఎస్సైలు ఎస్.కె తాహెర్ బాబా, బి గోపి, మహబూబాబాద్ టౌన్ ఎస్సై లు కె శివ,బి విజయ్ కుమార్ మరియు సిసిఎస్ సిబ్బంది, టౌన్ సిబ్బందిని మహబూబాబాద్ డి.ఎస్.పి ఎన్. తిరుపతి రావు అభినందించనైనది.

# ఒక్కో యూనివర్సిటీ కి 1000 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి

**-పి.డి.ఎస్.యు. నిర్మాణ జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు**

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల నిర్వహణ అభివృద్ధికి ,నాణ్యమైన పరిశోధనలకు ఒక్కొక్క యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్ లో 1000 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించాలని, విద్యారంగానికి బడ్జెట్లో 30% నిధులతో పాటు విద్యా శాఖ మంత్రిని నియమించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం గెస్ట్ హౌస్ లో పి.డి.ఎస్.యు. కేయూ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం




వహిస్తున్నాయి. ఫలితంగా యూనివర్సిటీలు పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నాయని తెలిపారు .రాష్ట్రంలో 2012 సంవత్సరం నుండి నేటి వరకు విశ్వవిద్యాలయాల్లో బోధన,బోధనేతర పోస్టులు రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేయకపోవడంతో అరకొర చదువులతో విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం కావాల్సి వస్తుందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం యుజిసి నూతన ముసాయిదా-2025 పేరిట వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల మనుగడను, స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే చర్యలకు ఒడిగడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్ లో మాదిరిగా అడ్మిషన్ పొందిన యూనివర్సిటీ విద్యార్థులందరికీ ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బి.బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా వి.కావ్య,ఉపాధ్యక్షులుగా గణేష్, వంశీ, సహాయ కార్యదర్శిగా యాదగిరి,నాగరాజు,శ్రీ చందన, కోశాధికారిగా సంగీత,సభ్యులుగా లోకేష్, ఫనింద్ర, శ్రీకాంత్, సాధన, శ్రీజ,సాత్విక, ఉమేష్, సౌమ్య, మౌనిక, చారి,స్వాతి,శివకుమార్, రాహుల్,పెరియార్, భాను, హరికృష్ణ,మల్లేష్, పృధ్విరాజ్, అక్షయ్ లను ఎన్నుకోవడం జరిగింది.

# ఘనంగా కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ జన్మదిన వేడుకలు




**కేసముద్రం, మార్చి 01, (తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్,తో కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానించి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తరాల వీరేష్ యాదవ్, కేసముద్రం మున్సిపాలిటీ టౌన్ మహిళా అధ్యక్షురాలు ప్రభు రాణి, గోనె శ్యామ, చరణ్, శ్రావణ్, సురేష్, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరి మృతి



**గణపురం,మార్చి 01 తరంగాలు:**



గణపురం మండల కేంద్రానికి చెందిన పుప్పాల రవి (47) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. గణపురం కు చెందిన రవి వృత్తిరీత్యా పరకాల ఆర్టీసీ డిపోలో ఉద్యోగం చేస్తున్నారు. తన స్వగ్రామమైన గణపురానికి శుక్రవారం సాయంత్రం వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రవి తండ్రి రామారావు తిరుపతి వెళ్లడంతో ఒంటరిగా ఇంట్లో ఉన్న తల్లికి తోడుగా ఉండేందుకు రవి రావడం జరిగిందని ప్రమాదవశాత్తు భావి వద్ద చేయి కడుక్కునేందుకు వెళ్లి జారి పడడంతో ఆయన మృతి చెందాడు. మృతుడు రవికి భార్య ఇద్దరు పిల్లలున్నారు.

# కష్టపడి చదివి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ఆర్సి,మార్చి01, తరంగాలు:**



సమాజంలో ఉన్నతమైన స్థానంలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు సూచించారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న అల్పసంఖ్యాక వర్గాల బాలికల రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వారి విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించారు.డిస్కోర్స్ అంటే ఏంటి?అని ప్రశ్నించారు.ఇది గ్రామర్ లో ఒక భాగమని, డిస్కస్ అనే పదం ద్వారా డిస్కోర్స్ అనేది వచ్చిందని, అంశాల పై చర్చను డిస్కోర్స్ అంటారని తెలిపారు.విద్యార్థినులు మంచి పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు పుస్తకాలను ,వార్తా పత్రికలను బాగా చదవాలని ,ప్రత్యేకించి సంపాదకీయాలను చదవాలని ఆమె సూచించారు.అలాగే రోమిల్లా థాపర్, వంటి మంచి ఉన్నతమైన వ్యక్తులా ఆశయాలు కలిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. బాగా చదవడం ద్వారా తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ,కుటుంబానికి చేయూతగా ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ఆమె జర్నలిజం, క్రోమోజోమ్స్ , తదితర అంశాల పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.అనంతరం కళాశాల వంటగదిని, డైనింగ్, పరిసరాలను పరిశీలించి వంటగది ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అపరిశుభ్రత కారణంగా ఏ ఒక్క విద్యార్థిని ఆసుపత్రి పాలు కాకుండా చూడాలని,బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ వాడవద్దని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. కాగా హాస్టల్ కు గ్యాస్ స్టవ్ లు కావాలని ప్రిన్సిపాల్ కోరగా అందుకు జిల్లా కలెక్టర్ అంగీకరించారు. ప్రిన్సిపల్ షాహిన్ షేక్,ఉపాధ్యాయినిలు తదితరులు ఉన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# మృతురాలి భౌతిక దేహానికి పిఏసిఎస్ ఛైర్మన్ కౌడగాని నివాళి




**వర్ధన్నపేట ప్రతినిధి,మార్చి 01,తరంగాలు :**
అనారోగ్యంతో మృతి చెందిన తాటికాయల ఎల్లమ్మ భౌతిక దేహానికి పిఏసిఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా నివాళులర్పించారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన తాటికాయల ఎల్లమ్మ (52) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,ఎల్లమ్మ భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,రూ. 3వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ తాటికాయల ఎల్లయ్య,మైదం బుచ్చిమల్లు,తాండ్ర పవన్,మైదం రంజిత్,కుమార్,రాజు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది




**వర్ధన్నపేట ప్రతినిధి, ,01మార్చి, తరంగాలు :**
సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని,సమాజ నిర్మాతలని,దేశానికి భావిభారత పౌరులను అందించడంలో ఉపాధ్యాయుని పాత్ర ప్రముఖమైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బాలకిషన్ అన్నారు. శనివారం వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుగా సంఘ జయశ్రీ,డిఈఓ గా పబ్బోజు రుత్విక్ లు,మిగతా విద్యార్థిని విద్యార్థులు వివిధ సబ్జెక్ట్ బోధకులుగా, వ్యాయామ ఉపాధ్యాయులుగా బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించి వారి అనుభవాలను తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ పబ్బోజు సునీత, ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# రెంటాల కేశవరెడ్డి కి డాక్టరేట్ ప్రదానం చేసిన కేంబ్రిడ్జి యూనివర్సిటీ



**హన్మకొండ ప్రతినిధి /తరంగాలు**
రెంటాల కేశవరెడ్డి కి డాక్టరేట్ ప్రదానం చేసిన కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఎం ఎ సోషియాలజీ పి జి డి సి ఎ (పీజీ డిప్లమా ఇన్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం ) చేసిన రెంటాల కేశవరెడ్డి ఉద్యోగ సంఘాలలో పనిచేసారు గేజిటెడ్ ఆఫీసర్స్ సంఘానికి వరంగల్ ఉమ్మడి జిల్లాలో కీలక పాత్ర పోశించినారు ప్రస్తుతం సామజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు.కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎంతో మందికి చేయూతను అందిస్తూ పూట గడువని పేదలకు,వలస కార్మికులకు,పేద కుష్ఠ రోగులకు,ఎయిడ్స్ భాధితులకు ఇలా ఎంతోమందికి నిత్యావసర సరుకులు అందిస్తూ హెల్త్ క్యాంప్స్,కరోనా సమయంలో కరొన తో బాధపడుతున్న ఎంతో మందిని అప్పటి స్థానిక చీఫ్ విప్ తో కలసి సేవ కార్యక్రమాలలో పాల్గొన్నారు,కరోనా సమయం లో రెండు సార్లు కరోనా బారిన పడ్డారు.ఇంటర్నేషనల్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అసోసియేషన్ అఫ్ అల్లేయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వారు కేశవరెడ్డికి కరోనా వారియర్ బిరుదును ఇచ్చారు.కేశవరెడ్డి కి కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ బిరుదును ఢిల్లీ లో జరిగిన కాన్వకేషన్ లో డాక్టరేట్ పట్టాను అందజేశారు. 1మార్చి 2025 ఢిల్లీ లో డాక్టరేట్ బిరుదును అందుకున్న సందర్భంగా హనుమకొండ పట్టణం లో ని పలువురు అభినందనలు తెలియచేసారు.కేశవరెడ్డి ప్రస్తుతం త్రినగరి అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా,వరల్డ్ వైజ్ కంజుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ తెలంగాణ స్టేట్ వైస్ ఛైర్మన్ గా కొనసాగుతున్నారు.కేశవరెడ్డి కి డాక్టరెట్ వచ్చిన సందర్భంగా మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,మాజీ కూడా ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి పలువురు జిల్లా రాజకీయ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియచేశారు.ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ ఈ డాక్టరేట్ ఇచ్చినందుకు కేంబ్రిడ్జి యూనివర్సిటీ కి కృతజ్ఞతలు తెలియచేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఎయిర్ పోర్ట్ కు అనుమతులు



**-ఓరుగల్లు ప్రజల చిరకాల వాంఛ మామునూరు విమానాశ్రయం**
**-సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**వర్ధన్నపేట ప్రతినిధి ,01మార్చి, తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే వరంగల్ మామునూరు విమానాశ్రయానికి అనుమతులు వచ్చాయని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ అన్నారు.శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో శాసన సభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,మాజీ జెడ్పీటీసీ కమ్మాగోని ప్రభాకర్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతి భానుప్రసాద్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ చేసిన కృషి ఫలించిందన్నారు.విమానాశ్రయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందన్నారు.విమానాశ్రయ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని తెలిపారు.గత బీఆర్ఎస్ పార్టీ కేసిఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పదేళ్లలో వరంగల్ జిల్లాకు విమానాశ్రయం గురించి పట్టిచుకోవాల్సిన భాధ్యతను విస్మరించిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 14 నెలల్లోనే మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి అనుమతులు సాధించిందన్నారు. విమానాశ్రయం నుంచి విమానాశ్రయానికి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జిఎంఅర్ సంస్థతో ఒప్పందం ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జిఎంఅర్ తో ప్రత్యేకంగా చర్చలు జరిపి ఎట్టకేలకు ఆ సంస్థ అంగీకారం తెలుపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు ఉత్తర్వులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఏఐ పరిదిలో 696.14 ఎకరాల భూమి ఉందని,అయితే విమానాశ్రయం ఏర్పాటుకు అదనంగా 253 ఎకరాల భూమి కావాలని ఏఏఐ ప్రభుత్వాన్ని కోరడంతో ప్రభుత్వం ఆ భూముల సేకరణకు నిధులు కూడా మంజూరు చేసిందని తెలిపారు.ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే పరిశ్రమల స్థాపనకు పెద్ద పెద్ద కంపెనీలు ముందుకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఎండీ చోటు బాయ్,పోశాల వెంకన్న గౌడ్,మాజీ కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, సమ్మెట సుధీర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బచ్చు గంగాధర్ రావు,మల్యాల దేవేందర్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం,నునావతు భీమా నాయక్,నాను నాయక్,మాజీ కోప్షన్ సభ్యులు ఎండీ అన్వర్,మండల మహిళా నాయకురాలు తీగల సునీత గౌడ్,పాక సుజాత,గుంటి కుమారస్వామి, గడ్డం సమ్మయ్య గౌడ్, నిమ్మనబోయిన పైడి,కొండేటి బాలకృష్ణ,బండారి సతీష్ గౌడ్,ఉప్పునూతల రాములు,ఎండీ మంజూరు,ఎండీ మక్బూద్,చెరుపెల్లి బాబు, విలాసారపు వెంకట్,జిల్లా నాయకులు శ్రీపాది సతీష్,నాంపెల్లి యాదగిరి,పులి శ్రీనివాస్,మాలోత్ చిట్టిబాబు నాయక్,చింత బాబు,బెజ్జం పాపారావు, కడారిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజ మల్లారెడ్డి, వంగాల రామచంద్రారెడ్డి,అనిమిరెడ్డి రామచంద్రారెడ్డి, సూరారపు నిరంజన్,బొంత కాంతం, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 01,(తరంగాలు ):**
మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గాదెపాక మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమర వీరులకు క్రొవత్తు తో నివాళులు అర్పిస్తూ వారి త్యాగలను మరువలేనివి అంటూ ఈ కార్యక్రమనికిముఖ్య అధితి గామహాజన సోషల్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రడపాక ఆదాం మాదిగ మాట్లాడుతూ వీరులకు మరణం లేదు జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించే ఉంటరు.మార్చి 01 మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం మాదిగ అమర వీరులారా,జాతి త్యాగ ధనులార,మీ త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదు.మీ పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదు.మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం.. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం మందకృష్ణ మాదిగ సారథ్యంలో మీ యాదిలో ఆశయాల దారిలో శ్రమిస్తాం భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తాం. అమరులు తెలబండ్ల రవి మాదిగ,సిర్రా నాగేశ్వరరావు మాదిగ,మీరా సాహెబ్ మాదిగ,గింజారపు ప్రభాకర్ మాదిగ,పొన్నాల సురేందర్ మాదిగ,నడిమిండ్ల దామోదర్ మాదిగ, ములుగు మహేష్ మాదిగ,దర్శనాల భారతి మాదిగ,పెద్దాడ ప్రకాష్ రావు మాదిగ,యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాశారు వారందరికీ నివాళులు అర్పిస్తున్నాం. 30 ఏండ్లు, ఒక తరం ఈఉద్యమంలో భాగమై మందకృష్ణన్న పిలుపు మేరకు శ్రమించారు వారందరికీ ఉద్యమ జేజేలు పలుకుతున్నాం.త్యాగాలు విలువైనవిక్రొవాతులతో నివాళులు అర్పించడం జరిగింది.మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడు ఇల్లందుల్ల రాంబాబు మాదిగ మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాలకు సమన్యాయం జరుగు పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు జోహార్లు 30 సంవత్సరాల ఎడతెగని పోరాటం ద్వారానే మాదిగ మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు సాధించుకున్నాం జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్ జరుగులని ఏ ఒక వర్గానికి అన్యాయం జరుగకూడదాని సమా న్యాయం చేయాలనే ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నం.ఈ కార్యక్రమం లొ ఎం యస్ పి జిల్లా ఉపాధ్యక్షులు రడపాక ఆదాము మాదిగ ఎం యస్ పి మండల అధ్యక్షులు ఇల్లందుల రాంబాబు మాదిగ, ఎం యస్ పి ఉపాధ్యక్షులు ఇల్లందుల యకనాదం మాదిగ,ఎం యస్ పి ఉపాధ్యక్షులు ఎడ్ల కొమురయ్య మాదిగ,ఎం ఆర్ పి యస్ ఉపాధ్యక్షులు ఎడ్ల తిమోతి మాదిగ, ఎం ఆర్ పి యస్ మండలం నాయకులు ఎడ్లశ్రీనివాస్ మాదిగ,ఎడ్ల చంద్రయ్య మాదిగ, తాటికాయల సమ్మయ్య మాదిగ, యాకయ్య మాదిగ,తాటికాయల పద్మ మాదిగ, మచ్చ కుమార్ మాదిగ, తాటికాయల కొమురయ్య మాదిగ, గుడేటి కొమురయ్య,సమ్మయ్య మాదిగ,వెంకటయ్య మాదిగ, నర్సయ్య మాదిగ,బిక్షపతి మాదిగ , నాయకులు పాల్గొన్నారు

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం







-ప్రధాని మోడీకి బిజెపి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్ ప్రతినిధి,మార్చి01,తరంగాలు:** వరంగల్ తూర్పు రంగశాయిపేట్ 42వ డివిజన్ మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి రూ.450 కోట్లు మంజూరు చేసినటువంటి ప్రధాని మోదీ కి వరంగల్ జిల్లా ప్రజలందరి తరపున బిజెపి రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కృతజ్ఞతలు తెలిపారు.శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ నాయకులు బక్కిరంజిత్, రామోజు మోహనాచారి, మిట్టపెల్లి కపిల్, కర్నె రవీందర్, అరె కార్తీక్, చాపల నాగరాజు, దూడ పరమేష్, దుబ్యాల అశోక్,దారబోయిన అనిల్, కృతం రంజిత్,ముత్తినేని విజయ్ చందర్,గాదె రాకేష్, షేర్ల అనిల్,బోయిని రాజు, బౌరిశెట్టి రాజేష్,ఆవునూరి రంజిత్,తోట కృష్ణ,గూడూరు తిరుపతి రెడ్డి,పందిరి చందు, ఆకుతోట అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్



**వరంగల్ ప్రతినిధి,మార్చి01,తరంగాలు:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ మేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి శనివారం ఆదేశాలు జారీ చేశారు.పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కుల గణన ప్రతులు చించివేయడంపై ఆ పార్టీ అధిష్టానం సీరియస్ అయింది.దీనిపై వివరణ ఇవ్వాలని మల్లన్నకు ఫిబ్రవరి 5వ తేదీన షోకాజ్ నోటీస్ జారీ చేశారు.12వ తేదీ లోపు వివరణ ఇవ్వాలని కోరినా...తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి స్పందన లేక పోవడంతో పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించి నందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు.టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయాలను అతిక్రమిస్తే ఊరుకునేది లేదన్నారు.మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు.రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే సస్పెన్షన్... టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు.తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు.రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు.భవిష్యత్లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై ఆ పార్టీ వేటు వేసిన సంగతి తెలిసిందే.తీన్మార్ మల్లన్న ను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**నెక్కొండ మార్చి 1 (తరంగాలు)** వెంకటనాయక్ తండ గ్రామానికి చెందిన ధరావత్ శ్రీను (40)అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.నెక్కొండ ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంకటనాయక్ తండాకు చెందిన ధరవత్ శ్రీను తన భార్య ఇద్దరు శుక్రవారం గొడవపడ్డారు. భార్య తిట్టిందని మనస్థాపన చెందినధరవత్ శ్రీను శుక్రవారం సుమా రాతి 9 గంటలకు పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ నా భర్త మృతి చెందాడని భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘన నివాళి

అమరవీరులకు నివాళులర్పించిన ఈదునూరి వెంకటేశ్వర్లు



**నెక్కొండ,మార్చి 1( తరంగాలు):** నెక్కొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మరణించిన మృతవీరులకు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ సెంటర్లో నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న మాట్లాడుతూ పద్మశ్రీ మాన్య మందకృష్ణ మాదిగ సుదీర్ఘంగా 30 ఏళ్ల పాటు సాగించిన ఎమ్మార్పీఎస్ పోరాటంలో భవిష్యత్తు తరాల కోసం ప్రాణాలను అర్పించిన అమరజీవులకు త్యాగాలను కొనియారడం జరిగింది. మారుతున్న ప్రభుత్వాలు ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నీరు గార్చే విధంగా చర్యలు చేపడుతున్నారని ఆయన అన్నారు. వర్గీకరణ పేరుతో కలయాపన చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయడంలో ప్రభుత్వం పక్షపాత్రగా వివరించడం లేద ని ఆయన అన్నారు.జనాభా నిష్పత్తిని పరిగణాలకు తీసుకొని శాస్త్రీయ దృక్పథంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజన ప్రభుత్వం అవసరమైతే నాలుగు గ్రూపులు కూడా కేటాయించి వర్గీకరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మారంపల్లి కొమ్మాలు, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి కొమ్ము కార్తీక్, మండల ఉపాధ్యక్షులు స్వామి యాకూబ్ రెడ్లవాడ గ్రామ అధ్యక్షులు భాస్కర్, బంజర పెల్లి గ్రామ అధ్యక్షులు అమ్మరాజు, నాయకులు మందయాకయ్య, ఇటికాల మహేందర్, వికలాంగుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాలరాజు, కవి రాజు, దీక్షకుంట్ల గ్రామ అధ్యక్షులు కొమ్మాలు, చెరుకు వెంకటాద్రి, ఎర్రోళ్ల మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

# చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయండి

-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు.నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.డిసిపి లు ఏ.ఎస్పీ, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్,డివిజినల్,జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు,దర్యాప్తు,సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు,ఆస్తి నేరాలు, పోక్సో కేసులు,మిస్సింగ్, గంజాయి,రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు,కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు.ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు,అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ లో వున్న చైన్ స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్థులను పట్టుకోవాలని బెయిల్ పై బయటకి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టు హాజర్ పర్చాల్ని,నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యం వద్దని,నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టాలని, అధికారులు భూతగాదాల్లో తలదూర్చవద్దని, సోమవారం నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలిసింగ్ లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని త్వరలో పదవ తరగతి,ఇంటర్ పరీక్షలు నిర్వహించబడుతాయని కావున విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్ళేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని,ఇదే సమయం మైనర్ డ్రైవింగ్,స్పీడ్ డ్రైవింగ్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సీపీ అధికారులను అదేశించారు.ఈ సమావేశంలో డిసిపిలు,షేక్ సలీమా,రవీందర్, రాజమహేంద్ర నాయక్,ఏ.ఎస్పీ చేతన్,మనన్ భట్ తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు పాల్గోన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం సాధ్యమైంది

-ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ పి ముత్తయ్య

-సీఎం రేవంత్,మంత్రి దామోదరకు మాదిగ సమాజం రుణపడి ఉంటుంది

-బంధు సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి



**వర్ధన్నపేట ప్రతినిధి ,01మార్చి, తరంగాలు :** ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం సాధ్యమైందని ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ పి ముత్తయ్య అన్నారు.శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వశపాక నరసింహ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సెంటర్ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ పి ముత్తయ్య,బంధు సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి హాజరై మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం జరిగిన పోరాటాల సమస్యలను పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎస్సీ సబ్ ప్లాన్ సృష్టికర్త తెలంగాణ రాష్ట్ర విభజన ఏర్పాటులోకి కీలక భూమిక పోషించిన గొప్ప మాదిగ మేధావి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో ఈనెల 4వ తేదీన అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని ఇంత గొప్ప కార్యాన్ని నిర్వహించిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎస్సి వర్గీకరణ ఏ ఒక కులంకు వ్యతిరేకం కాదని 59 కులాల సామాజిక న్యాయాన్ని గుర్తించి ఫిబ్రవరి 4వ తేదీని సామాజిక న్యాయ దినంగా ప్రకటించడం గొప్ప కార్యమని తెలిపారు.30 ఏళ్ల పోరాటానికి సార్ధకత నేటి ప్రభుత్వం చేసిందని మాదిగ అమరవీరుల త్యాగాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ సాధ్యం చేసిందన్నారు.నాడు స్వతంత్రం కోసం పోరాడిన పార్టీ తెలంగాణ అమరవీరుల త్యాగాలను చూసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ నేడు న్యాయమైన పోరాటం చేస్తున్న మాదిగల న్యాయమైన డిమాండ్ ను మాదిగల అమరవీరుల ఆశయాల స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో అమలు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు,జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్,ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దబ్బెట నరసయ్య,ప్రజా సంఘం అధ్యక్షులు గబ్బెట బాబు, రాయపర్తి మాజీ ఎంపీపీ కంజర్ల ఎల్లయ్య,టివిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాజు,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, తాళ్ల రమేష్,మారెపల్లి ఎల్లయ్య,మారెపల్లి నరసయ్య,చిన్నపెల్లి రాజు,యాకయ్య,వివిధ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే నాయిని

**-వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సందర్భంగా**

**-సీఎం కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని,జిల్లా నేతలు...**



**వరంగల్ ప్రతినిధి,మార్చి01,తరంగాలు:** వరంగల్ ప్రజల కోరిక మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హైదరాబాద్ లో ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి జిల్లా ప్రజల పక్షాన,ప్రజా ప్రతినిధుల పక్షాన ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని.ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,పోరిక బలరాం నాయక్,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,రేవూరి ప్రకాష్ రెడ్డి,కే ఆర్ నాగరాజు,మురళి నాయక్,దొమ్మటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలతో పాటు ఉపాధినీ కల్పించే నాణ్యమైన విద్యను అందించాలి ఎమ్మెల్యే దొంతి

**ఎస్టి తెరెస పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే దొంతి**







**చెన్నారావుపేట మార్చి 1 (తరంగాలు)** చెన్నారావుపేట మండలంలోని తిమ్మారాయిని పహాడ్ గ్రామంలోనీ ఎస్టి తెరెస హైస్కూల్ ఆన్యూవల్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి పాల్గొనీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి . మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగాలతో పాటు ఉపాధినీ కల్పించే నాణ్యమైన విద్యతో పాటు ఉన్నతమైన విలువలను అలవర్చుకునే విధంగా తీర్చి దిద్దాలని ఎస్టి తెరెస పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏఎంసి చైర్మన్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టి కార్యకర్తలు పాల్గొన్నారు

## ట్రాక్టర్ కింద పడి 6 సంవత్సరాల బాలుడు మృతి



**పాలేరు ఆర్సీ. 01మార్చి (తరంగాలు)** పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామం నందు శని వారం ఉదయం నల్లగట్టు ఉపేందర్ కొడుకు నల్లగట్టు రోహిత్ (6) సంవత్సరాలు, ట్రాక్టర్ మీద కూర్చొని ఉండగా ఇంజన్ కు ఉన్న తాళం తిప్పడంతో సడన్ గా ట్రాక్టర్ స్టార్ట్ అయ్యి ముందుకు కదలడంతో భయంతో ట్రాక్టర్ మీద నుండి కిందకు దూకడంతో ట్రాక్టర్ వెనుక చక్రాల కింద పడి తలకు బలమైన గాయం కావడంతో తల్లిదండ్రులు వెంటనే తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. వైద్యులు పరీక్షించి బాలుడు మృతి చెందినాడు అని తెలిపారు. బాలుడి తండ్రి ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు ప్రారంభించిన తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్.

# ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి

**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడీ శ్రీనివాస్**




**వరంగల్ ప్రతినిధి,మార్చి01,తరంగాలు:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేశారు.వరంగల్ అబ్బని కుంటలో తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం సంఘ ఉపాధ్యక్షులు ఊరటి అంశాల్ రెడ్డి అధ్యక్షతన జరిగినది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమీడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీని చేస్తామని,రైతు బంధు ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తామని మాట ఇచ్చి ఓట్లు వేయించుకొని తర్వాత ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతులకు అందించలేదు.దీనివలన రైతులు పెట్టుబడి సహాయం కొరకు ఎదురు చూస్తున్నారు.పూర్తిస్థాయిలో మాఫీ చేయకపోవడం సరికాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతుబంధు, రుణమాపిని రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ మధ్యకాలంలో మిర్చి పండించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం 11500 ప్రకటించడం జరిగింది.కానీ మిర్చి రైతులు ఎకరాకు లక్షకి పైగా పెట్టుబడి పెట్టి పండిస్తే కొన్నిచోట్ల విత్తనాల నకిలీ,పంటకు తెగులుచసోకి దిగుబడి ఎకరాకి ఐదు ఆరు,క్వింటాళ్లు మాత్రమే పండుతుంది.ఇటువంటి సమయంలో పెట్టుబడి కూడా రాలేని పరిస్థితిలో మిర్చి రైతులు అయోమయంగా ఉన్నారు.కేంద్ర ప్రభుత్వం మిర్చి రైతులకు మద్దతు ధర 25 వేల చొప్పున కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆత్మహత్యలు చేసుకోకుండా ఆపాలని ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా మార్చి 5 నుండి 13 వరకు రాష్ట్రవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని దీనికి అన్ని సంఘాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా రైతాంగాన్ని కోరడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి,మోకిడి పేరయ్య,జెండా అంబయ్య,నల్ల విజేందర్,జంగ జనార్ధన్ రెడ్డి,రేముడాల దామోదర్ రెడ్డి, సిరుల రవీందర్,తిప్పారపు రాజు,సోమిడి సాంబయ్య,బొల్లు ఎల్లయ్య,గూగులోతు లచ్చులు, సముద్రాల రాజమౌళి,బరుపాటి రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఓరుగల్లు



**-విమానాశ్రయానికి అనుమతులు రేవంత్ సర్కార్ కృషి**

**-సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట ప్రతినిధి ,మార్చి01, తరంగాలు :** తెలంగాణ రాష్ట్రానికి ఓరుగల్లు తలమానికంగా మారబోతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషిని ఓరుగల్లు ప్రజలు మరువరని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయ అనుమతులు రావడం కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డిని శనివారం సీఎం నివాసంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సిఎం నివాసంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎంపీలు డాక్టర్ కడియం కావ్య,పోరిక బలరాం నాయక్,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్,అడ్లూరి లక్ష్మణ్,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,నాయిని రాజేందర్ రెడ్డి,రేవూరి ప్రకాష్ రెడ్డి,భూక్యా మురళి నాయక్ లతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దొమ్మటి



సాంబయ్య,మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ విద్యార్థులకు రికార్డ్ స్థాయిలో ప్రాంగణ నియామకాలు



**ఖమ్మం ప్రతినిధి, 01మార్చి, తరంగాలు :** స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రీమియర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో 135 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని,అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపిక అవడం గర్వకారణమని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు.ఇంజనీరింగ్ విద్యార్థులకు అపార అవకాశాలు ఉన్నాయని, అవకాశం వచ్చినప్పుడు అందిపుచ్చుకోవాలని కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు.ప్రీమియర్ ఎనర్జిస్ హెచ్ ఆర్ రవీందర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, కోడింగ్ వంటి అంశాలతో పాటు టెక్నికల్ గా వస్తున్న మార్పులను గమనిస్తూ నిరంతరం నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ పై మొదటి సంవత్సరం నుంచే తరగతులు నిర్వహిస్తున్నామని అది అధిక సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు సాధించడంలో ఎంతో తోడ్పాటు అందిచ్చిందని తెలిపారు. ఎస్ మురళీ కృష్ణ మాట్లాడుతూ వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగం కల్పించడమే శ్రీ చైతన్య ధ్యేయమని తెలిపారు.కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కంపెనీలు సబ్జెక్టు సంబంధించిన కోర్ నైపుణ్యాలతో పాటు కాంపిటేటర్ స్కిల్స్ ఉండాలని భావిస్తున్నాయని వాటికి అనుగుణంగా విద్యార్థులు తర్ఫీదు పొందాలని అన్నారు.కోర్ బ్రాంచిల తో సంబంధం లేకుండా కంపెనీ లో ఆఫర్స్ ఇస్తున్నాయి అని ఐటీ కంపెనీలు కంప్యూటర్ సైన్స్ తో పాటు ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ మెకానికల్ సివిల్ విద్యార్థులకు కూడా ఆఫర్స్ ఇస్తున్నాయని కళాశాల ప్లెస్మెంట్ అధికారి డాక్టర్ రాజేశ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్ మరియు వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ హరిప్రసాద్,డాక్టర్ చిరంజీవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.







